ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003
ఉదయం ★ ★
Regd: A-336

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

రైతుల పాలిటి వరప్రసాదము!
వర్థింగ్టన్ పింప్సన్ మోనో బ్లాక్ పంపు సెట్టులు
పూర్తి వివరములకు
బెస్ట్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
183/184 రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్.

సంపుటి: 2 సంచిక: 15 ★ సికిందరాబాద్, 16-10-1961 సోమవారం ★ 4 పేజీలు: 7 నయాపైసలు

ఐదు వేలుమించిన జనాభాగల ప్రతిపట్టణానికి విద్యుచ్ఛక్తిసరఫరా

భారత రక్షణ మంత్రి కృష్ణమీనన్‌కు స్వస్థత

ఆసుపత్రినుంచి నివాసానికి తిరిగి రాక

న్యూయార్క్, అక్టోబర్ 15

రక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ ఆస్పత్రినుండి తిరిగి వచ్చేశారు.

ఆయన ఆరోగ్యంగానే ఉన్నా కొద్ది రోజులు పరకు డాక్టరు ఆయనను పరిశీలిస్తూనే ఉంటారని ఒక వ్రాతవిది అన్నారు.

వచ్చే వారంలో శ్రీ మీనన్ సమితి సమావేశానికి హాజరై, రాజకీయ సంఘటనలలో పాల్గొంటారని కూడా అతను అన్నారు

బహుశా ఆయన సోమవారంనాడు సమితిలో ప్రసంగించవచ్చు

డాక్టరు ఒప్పుకొంటే ఒక వారం రోజులలో ఆయన భారత దేశానికి తిరిగి రావచ్చు.

41మంది ఉద్యోగుల నిరశన దీక్ష

విజయవాడ అక్టోబర్ 15

ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘం ఆ దేశాన్ని పురస్కరించుకొని విజయవాడ పవర్‌హౌస్ గుండాలవర్క్‌షాప్, కన్‌స్ట్రక్షన్ శాఖ ఉద్యోగులు 41 మంది నేటి ఉదయం 7 గంటలనుంచి ఒక రోజు నిరశనదీక్ష ప్రారంభించారు.

చిరకాలంగా అవరిష్కృతంగా ఉన్న తమ ఇబ్బందులను నివారించ జేసుకోవాలికి వారు ఈ చర్య గైకొంటున్నారు.

తృతీయ ప్రణాళిక ముగిసే నాటికి సాధ్యమని ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 15

దేశంలోని 5 వేల కంటె ఎక్కువ జనభాగం పట్టణాల విద్యుచ్ఛక్తి కరణ తృతీయ ప్రణాళికాంతానికి వార్త పగలదని అనున్నారు.

ఇవి కాక అదనంగా 2 వేల నుంచి 5 వేల వరకూ జనాభాగల 10 వేల పట్టణాలకు అదేకాలంలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలను కల్పిస్తారు.

గ్రామీణ ప్రాంతాల విద్యుచ్ఛక్తి కరణ నిమిత్తం తృతీయ ప్రణాళికలో రు. 105 కోటను కేటాయించారు.

ద్వితీయ ప్రణాళిక కాలంలో 17 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలను కల్పించారనీ అంటే లక్ష్యానికి మించి అదనంగా రెండు వేల గ్రామాల విద్యుచ్ఛక్తి కరణ జరిగిందనీ నేడు వెలువడిన అధికార ప్రకటన వివరించింది.

తృతీయ ప్రణాళిక కాలంలో 20 వేల గ్రామాల విద్యుచ్ఛక్తి కరణ జరుగవలసి వున్నది.

పారిస్, అక్టోబర్ 16

ఫ్రాన్స్ మాజీ ప్రధాని పాల్ రవదియర్ నన్ని తృతి చెందారు.

చైనా నాయకులకు నేపాల్ ఆహ్వానం

సంయుక్త ప్రకటనలో వెల్లడి

హాంగ్‌కాంగ్, అక్టోబరు 15

నేపాల్‌రాజు మహేంద్ర చైనా ప్రధాని చౌ ఎన్ లై, అధ్యక్షుడు లీషావ్ చీ నేపాల్ పర్యటనకు రావలసినదిగా ఆహ్వానించారని, ఆ ఆహ్వానాన్ని వారు సంతోషంతో అంగీకరించారని నేడు జారీ చేసిన నేపాల్ - చైనా సంయుక్త ప్రకటన తెల్పుతున్నది.

మహేంద్ర చైనా పర్యటన అనంతరం ఈసంయుక్త ప్రకటన వెలువడినది. ఉభయ దేశాలమధ్య సమస్యలన్నీ ఉభయులకు సంతృప్తికరంగా పరిష్కారమైనాయని ఆ ప్రకటన తెల్పుతున్నది.

రాష్ట్రమంతటా ప్రదర్శనలు జరపటానికి అస్సాం కొండజాతివారి నిర్ణయం

షిలాంగ్, అక్టోబరు 15

కొండప్రాంతాలలో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్న కొండజాతి నాయకుల మహానతి తమ కోర్కెను ప్రకటించటానికి గాను అక్టోబర్ 24 వ తేదీనాడు అస్సాంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శన జరుపుతున్నది.

ఈ ప్రదర్శనలు ఊరేగింపులు, ఎన్నికల రూపంలోనే కాక శాసన సభతోపాటు అన్ని అధికార సంస్థల నిర్మాణానికి కొండ ప్రాంత సభ్యులు రాజీనామాలు సమర్పించటం కూడా జరుగుతుంది

టర్కీలో ఎన్నికలు

అంకారా, అక్టోబరు 15

టర్కీలో 1969 మే నెలలో జనరల్ కెమాల్ గుర్సెల్ నాయకత్వంలో జరిగిన తిరుగుబాటు అనంతరం తొలిసారిగా ఏర్పాటైన పార్లమెంటరీ ఎన్నికలలో నేడు సుమారు 180 లక్షల మంది ఓటరు పాల్గొన్నారు. దేశంలో సామాన్య ప్రజాస్వామిక పాలక వ్యవస్థను పునరుద్ధరించ టానికి తొలి దశగా ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. —ఎ.ఎస్.పి.

టెలిఫోనులో టెలివిజన్

మాస్కో అక్టోబరు 15

టెలిఫోన్‌లో మాటాడు తున్నప్పుడు అవతలివ్యక్తిని చూడవచ్చు. ఇందుకు సంబంధించి జరిగిన ప్రయోగాలు విజయవంతమైనాయి. రేపటినుంచి మూడు టెలివిజన్ ప్రసారాల ప్రజలకు ఈ సౌకర్యంలభిస్తుంది.

వివరాలను టాస్‌వార్తా సంస్థ ఇక్కడి వెల్లడించినది. మాస్కోలోని "నిడియో-టెలిఫోనిక్" కేంద్రం నుంచి ప్రజలు లెనిన్ గ్రాడ్‌లో ఉన్న వారితో టెలిఫోనులో మాటాడటమే కాక అదే సమయంలో టెలివిజన్ తెరపై వారిని చూడవచ్చుకూడా.

ఒకేసారి అనేకమంది ఈ కేంద్రం నుంచి సంభాషణలు కొనసాగించవచ్చు. ఈ వ్యవస్థ యంత్రాల పాలనను, ఇతర వివరాలను కూడా ప్రసారంచేయగలదు.

ప్రస్తుతం ఇక్కడి ఇరువంటి సంభాషణలు కొనసాగించే కేంద్రం ఒకటే ఉన్నప్పటికి త్వరలోనే మరికొన్ని నెలకొల్పు తారని టాస్ తెల్పినది.

తర్వాత ఈ సౌకర్యాలన్నీ ఇతర నగరాలకే కాక, ఇతర దేశాలకు కూడా విస్తరిస్తారట.

సిరియాపట్ల నాసర్ వైఖరి ప్రశంసనీయం

కైరోలో డాక్టర్ రాధాకృష్ణ ప్రకటన

కైరో, అక్టోబరు 15

హంగేరీ, హాలెండు దేశాలలో అధికార వర్గాలనేలు వారికి పెడుతూ పేరిక్కడికి వచ్చిన ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ఇక్కడ కొద్దిసేపు ఆగారు.

విమానాశ్రయంలో విలేకరులతో మాటాడుతూ డాక్టర్ రాధాకృష్ణన్ సిరియా సంఘటనల పట్ల అధ్యక్షుడు నాసర్ ప్రదర్శించిన ఒరిమి ఇండియాకు బాగా నచ్చినదని, ఆ వైఖరి సిరియా, అరబ్ రిపబ్లిక్‌ల మధ్య సత్సంబంధాలు ఏర్పడటానికి దోహదం చేయగలదని అన్నారు.

తొలి కార్యక్రమం ప్రకారం డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షుడు నాసర్‌తో కలిసి ఉదయపు ఉపాహారం తీసుకోవలసినది. కాని ఆయన సమానం వాలుగు గంటలు ఆలస్యం కావటంతో ఆ కార్యక్రమాన్ని రద్దు చేశారు. తిరిగి వచ్చేటప్పుడు నాసర్‌ను కలుసుకో గలనని ఆశిస్తున్నాయని రాధాకృష్ణ అన్నారు.

రాజీ కుదరని పేర్లపై కేంద్రబోర్డు పరిశీలన

కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశంలో వడపోత సంఘంవారి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 15

వడపోత సంఘం సిఫార్సు చేసిన అభ్యర్థుల జాబితా విషయంలో ప్రదేశ్ ఎన్నికల సంఘంలో నేడు కూడా ఏకాభిప్రాయం కుదరజాల నందున సమావేశం రేపటికి వాయిదా పడింది.

198 నియోజకవర్గాల విషయంలో సూత్రంగా అంగీకారం కుదిరినట్లు సుమారు 50 నియోజకవర్గాల విషయంలో విభేదాలున్నట్లు ఇప్పుడు తెలిసినది. ఇందులో 25 నియోజకవర్గాలు కొరకరాని కొయ్యగా పరిణమించినట్లు తెలుస్తున్నది. ఎందుకంటె వీటి విషయంలో కొందరు సభ్యులు తీవ్రవిభేదాలను ప్రదర్శిస్తున్నారు.

విభేదాలను ఎవ్వరు "సడుకుంటారో" అని విలేకరులు ప్రశ్నించగా ఎన్నికల సంఘంలోని ప్రముఖ సభ్యుడొకడు "సడుకోటానికి ఇవ్వరు ఒకరుదురుకుకోలేదున్నాయి అని అన్నారు.

నియంతృత్వ పోకడలు

వడపోత సంఘం తాము నిర్ణయించిన జాబితాను తిరుగులేనిదిగా జారీ చేయడమే కాక ఎన్నికల సంఘం కిమ్మనకుండా దానిపై తమ ఆమోదముద్ర వేయాలని వారి అభిప్రాయమట. అయితే ఉపసంఘాన్ని నియమించినది కాని ఇచ్చిన జాబితాను రూపొందించి ఎటుకొని రావటం కూడుకోన్న వని గనుక వాటిని ఒక క్రమపద్ధతిలో పెట్టి వడపోయాలని మాత్రమే ఉపసంఘాన్ని కోరటం జరిగిందని ఈ సమయంలో కొందరు జ్ఞాపకం చేస్తున్నారు. అటువంటిది పోయి వడపోత సంఘంకన జాబితాను రూపొందించి ఎటుకొని రావటం హద్దుమీరి ప్రవర్తించటమే అయిందని కొందరు సభ్యులు అంటున్నారు. అయితే వడపోత సంఘ సభ్యులు మాత్రం దీనిని తమ విజయపు ప్రతీకలకు సంబంధించిన సత్యకపోరంగ భావిస్తున్నారు. ఇతర సభ్యులేమో దరమీస్తులను అమూలాగ్రంగా పరిశీలించ వలసినదేనని అంటున్నారు.

ముఖ్యమంత్రిపై ఐతిడి

ఎన్నికల సంఘ సమావేశంలో వ్యక్తిగతంగా అవలంబించిన ముఖ్యమంత్రిపై పీర్లైనంతమంది అభ్యర్థుల విషయంలో ఏకగ్రీవాభిప్రాయాన్ని సాధించటానికిగాను తీవ్ర ఒత్తిడి తీసుకొని వస్తున్నట్లు తెలిసినది ఈ పరిస్థితులలో ఏకాభిప్రాయంకు దగిన 198 మంది పేరును ఏకగ్రీవామోదం ఇవ్వాలని వడపోత సంఘం కోరుతున్నది. మిగతా అభ్యర్థుల విషయంలో కూడా వడపోత సంఘం సిఫార్సులను, వాటిలో ఏకరవించిన సభ్యుల విన్నాభిప్రాయాలతో కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు పరిశీలన సంపాలని కూడా వడపోత సంఘంలో కోరుతున్నది. ఈ విషయంపై సంఘంలో నేడు అంగీకారం కుదరలేదు. రేపు మళ్ళీ ప్రయత్నిస్తారు.

బీహార్‌లో కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

విభేదాలింకా సమసిపోలేదు

పాట్నా, అక్టోబర్ 15

వచ్చే ఎన్నికలలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను ఏకగ్రీవ నిర్ణయం ద్వారా తయారు చేసే విషయమై మంత్రి వర్గసమావేశం మధ్య మంత్రి ఎర్రగొళ్ళ ఎ కిం మధ్య జరిగిన రాజీ సంప్రదింపులు ఫలప్రదంకా లేదని తెలుస్తుంది.

అభ్యర్థుల నిర్ణయం ఏకగ్రీవంగా జరగాలి

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఉద్ఘాటన

అలహాబాదు, అక్టోబరు 15

రానున్న ఎన్నికలలో సమైక్య పోరాటం కొనసాగించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు దేశవ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ఉద్బోధించారు.

నగరకాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాటాడుతూ శ్రీ శాస్త్రి పై విధంగాఅన్నారు.

వచ్చే ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయం ఏకగ్రీవంగా జరగాలని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు. ఒకవ్యక్తిని పార్టీ అధికార అభ్యర్థిగా కేంద్ర పార్లమెంటరీబోర్డు తుంగీకరించిన తర్వాత ఇతర పక్షులంతా ఆ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆయన అన్నారు.

మతపక్షాలను ఓడించటానికి కమ్యూనిస్టుల దృఢ సంకల్పం

నంబూద్రిపాద్ ప్రకటన

త్రిచూర్, అక్టోబరు 15

కేరళలో జరగనున్న పార్లమెంటరీ ఉపఎన్నికలలో ముస్లింలీగ్, జన సంఘం వంటి మతపక్షాలను ఓడించటానికి కమ్యూనిస్టు పార్టీ శక్తి వంచన లేకుండా కృషి చేయగలదని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడు అన్నారు.

ఏడేసి నియోజక వర్గంలో ముక్కోణ పోటీ ఉంటే మైనారిటీ పక్షాలు గెలుపొందే సూచనలు ఉన్నట్లయితే కాంగ్రెస్‌కు అనుకూలంగా తమ అభ్యర్థులను ఉపసంహరించు కోటానికి కూడా సందేహం చేయమని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

కలరావల్ల 5249 మంది మరణం

పాట్నా, అక్టోబరు 15

కలరావల్ల గత మే నెల నుంచి ఇంత వరకు బీహార్‌లో 5249 మంది మరణించారని నేడిక్కడ అధికారికంగా తెలిసినది.

హిందీకవి మృతి

అలహాబాద్, అక్టోబరు 15

ప్రముఖ హిందీకవి నుర్యకాంత్ త్రిపాఠి "నిరాలా" నేటి ఉదయం ఇక్కడి తమ 65 ఏట మృతి నొందారు.

హైదరాబాద్, అక్టోబర్ 15

సెంట్రల్ గవర్నమెంట్ ఎంపాయిస్ అక్టోబర్ 21 న పాయంత్రం 5 గంటలకు జరిగే "గాన్‌వజ్ కల్చరల్ సొసైటీ" సమావేశంలో "నాజ్ మొక్క శాస్త్రీయ ఉపయోగాలు" అన్న అంశంపైన చర్చా గోష్ఠి జరుగుతుంది.

ఇరాక్ వాణిజ్య సంఘం ఇండియా పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబరు 15

ఇరాక్ వాణిజ్య సంఘాన్ని భారత దేశం సందర్శించమని వ్యాపారాభివృద్ధిని గూర్చి ముచ్చటించేటకు రమ్మని భారత ప్రభుత్వం కోరింది. ఈ సంవత్సరాంతానికి ప్రతినిధివర్గం ఇక్కడికి వస్తుంది. ఇరాక్ చేంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, యితర వ్యాపారులు కలసివచ్చే డెలిగేషన్‌ను తేయాకుపైన భారత తేయాకు బోర్డువారుఅంతర్జాతీయ సాయిలో మేర్పాటు చెయ్యబోయే సమావేశానికి హాజరుకమ్మని ఆహ్వానించారు. యీ సమావేశం ఆశయం భారతీయ తేయాకు ఎగుమతిని వృద్ధిచేయడం. 50 దేశాలకు పైగా యీ సమావేశంతో శక్తిచూపాయి. ఇది వచ్చేతరవత్సరం కలకత్తాలో జరుగుతుంది. భారతీయ తేయాకు ఇక్కడి ప్రజలు తేయాకు ఇక్కడికి తిరిగి వస్తారు.

బలాబలాల పోటీలో విజయం షోంబేదే

సమితి కుదుర్చుకొన్న ఒప్పందంపై పరిశీలకుల అభిప్రాయం

న్యూయార్క్, అక్టోబరు 15

ఐక్యరాజ్యసమితి, కటాంగా ప్రభుత్వం మధ్య కుదిరిన యుద్ధవిరమణ ఒప్పందానికి సరతులు సమితిలో బలాబలాల పోటీలో విజయం షోంబేదేనని స్పష్టం చేస్తున్నాయని ఇక్కడి పరిశీలకవర్గాలవారు అభిప్రాయ పడుతున్నారు.

ఆఒప్పందానికి అనంతర పరిణామాలలో సమితి కేంద్ర ప్రభుత్వాలు చేసిన సాహసవాదాలు నిలబెట్టుకోటానికి వీలేలేదు.

ఆఒప్పందానికి సరతులు సమితి అధికారులు వలువురికి ఆశ్చర్యాన్ని కల్గించినవని "న్యూయార్క్ టైమ్స్" నేడు వ్రాసినట్లు పి. టి. ఐ.

భారతీ సంఘానికి స్వంత భవనం

జబల్పూరు, అక్టోబరు 15

గత డిసెంబర్‌లో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం జరిపిన భారతీయ రచయితల సంఘమైన "భారతీ సంఘం" న్యూఢిల్లీలోని పౌర్ ఎవెన్యూలో స్వంత భవనాన్ని నిర్మించు కొంటున్నది. వచ్చే మేదాదిలో ఈ భవనం సిద్ధం కాగలదని సంఘం కన్వీనర్ పార్లమెంటు సభ్యుడైన సేఠ్ గోవిందదాస్ నేడు తెలిపారు.

ప్రధాని ఢిల్లీ తిరిగిరాక

న్యూఢిల్లీ, అక్టోబరు 15

ఆస్ట్రియా నుంచి ప్రధాని శాస్త్రి నేడు ఇక్కడికి తిరిగి వచ్చారు.

దేశంలో అల్పాదాయ వర్గాల సంక్షేమం

ప్రభుత్వం నియమించిన పరిశీలక సంఘం సూచనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 15

భారత దేశంలో సంవత్సరానికి వెయ్యిరూపాయల లోపు ఆదాయం వచ్చేవారు 80 శాతం వరకూ ఉన్నారనీ, వీరందరూ అరికంగా వెనుకబడిన వరాలకు చెందినవారేనని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అధ్యక్షతనేర్పడిన పరిశీలక సంఘం నేడు పేర్కొన్నది

అయితే రు. 500లు లోపు ఆదాయం వచ్చేవారు దేశంలో 50 శాతం ఉన్నారని వీరికి ముందుగా సహకారం లభించాలనీ ఈ సంఘం పేర్కొన్నది 250లోపు వచ్చే వారందరినీ అనాదులుగానే వీరు పరిహరించారు.

కుల, మత వ్యవస్థను సమూలంగా నిర్మూలించి, ఎర్పరతోముకు పెన అహింసాయుత సాంఘిక విప్లవ మార్గాలే దేశంలోని ఈ వర్గాల వారిని ఉపరించి గిలచని వీరన్నారు.

సమాజ ఏకాకి కార్యక్రమం వంటివాయతి రాజ్ పథకాలు భారత దేశంలోని ఐదుగురుతుల ఆకాలికృషికి ఎలా తోడ్పడగలవో పరిశీలించేందుకు అధిక్యం ఎకరాలకూ అరికి సహాయాన్ని సద్వినియోగం చేసే మార్గాలను రూపుదేందుకు ఈ సంఘాన్ని నియమించారు

దీనిలో ఎనిమంయిగురు సభ్యులున్నారు. 1960 డిసెంబరులో భారత ప్రభుత్వం ఈ సంఘాన్ని నియోగించింది గ్రామ పాంతాలలో పాలాగ్రామకాలిన్యాన్ని పరిశీలించి కార్యక్రమాలూ విస్తృత పథకాలూ కలిగించినందుకు దేశంలో నిరుద్యోగం ఉందని వీరు నొక్కి వక్కాణించారు

ఈ ఎన్నికల అర్థిక పురోగతి ప్రధాన హేతువు సులభమైన మూలధనం పథకమూ మాత్రమే కాక జనాభాలు దేశంలోని సహజ [illegible] మధ్యనున్న వ్యత్యాసం కూడా కారణమని వీరన్నారు.

చిన్న చిన్న కుటీరపరిశ్రమలు నాడా ప్రజల దారిద్ర్యానికి కారణమన్నారు ఆయా గ్రామాలలో ఉన్న కొనుగోలు గ్రామ యూనిట్టులో ఉండాలనీ వీరు సూచించారు.

భూమిపై ఉమ్మడి యాజమాన్యం అనే అంశాన్ని సభలకు లోబరించినారు యీ అంశాన్ని [illegible] తొలగించి గలదన్నారు కూడా పెంపొందించటం [illegible] కలిగిన సౌకర్యాలు [illegible] నివారణ ఎర్పరుచు [illegible] మన్నుగు వాటిద్వారా అర్థిక స్థితిని పెంపొందించ వచ్చునని వీరు స్పష్టం చేశారు.

కార్మిక సహకార సంఘాలకు కొంటారులు అప్పగించాలన్నారు

గ్రామాలలో పరిశ్రమలను పెంపొందించడానికి గ్రామాలలో సహకార వాటాల ద్వారా పెట్టుబడిని సేకరించాలన్నారు.

ఐక్యతాసాధన కృషిపై నాటకానికి బహుమతి

కేంద్రమంత్రి ప్రకటన

కలకత్తా, అక్టోబర్ 15

"సమైక్యతాసాధనకు భారతదేశం కృషి" అనే అంశంపై 14 భారతీయ భాషలలో రచించిన ఉత్తమ నాటకాలకు కేంద్ర ప్రభుత్వం తగు బహుమతులు ఇవ్వటానికి నిర్ణయించినది

కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నేడిక్కడ సూనిన లక్షిత కార్యక్రమ వ్యవహారాల కేంద్ర మంత్రుల సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ ప్రకటించారు. పి. టి. ఐ.

కే సాల్‌దీపై అగ్నిగోళాలవర్షం

క్యూబా నౌకాదళం చర్య

హవానా, అక్టోబర్ 15

క్యూబాసీకాపరుళ్ళ దీపానికి చెందిన ఒక యాట్‌పై సహమూన్ లోపికే సాల్ కీలపై నున్న అగ్నిగోళాలు పరిసించినదన్నవార్తను పరిష్కరించుకోవ ఆధికారులు ఇక్కడ ఉన్న 46 మంది కాపాడ్రా వ్యక్తులే క్యూబన్ పౌరులను భావించేయుండనట్లు విదేశాలు శాఖ నేడు ప్రకటించినది

ఆ కరంజాడులు ఇప్పుడు కోస్టు గార్డు లాంచిలో పారిడాకు, ఎస్తున్నట్లు ఆ ప్రకటన తెల్పినది.

ఉప్పందం పరతులు అమలు పరచనందుకు అకాలీల నిరసన

ప్రధాని లోక్యాన్ని కోరటానికి కార్యవర్గ సమావేశం నిర్ణయం

అమృత్‌సర్, అక్టోబరు 15

కేంద్ర ప్రభుత్వం అకాలీదళం మధ్య కుదిరిన ఉప్పందం పరతులను, ప్రత్యేకించి మాస్టర్ తారాసింగ్‌పై పెట్టిన కేసులోనివి అన్న కేసులను ఉపసంహరించి వేయాలన్న షరతును అమలు పరచటం లేదని అంటూ అకాలీదళం కార్యవర్గం నేడిక్కడ జరిపిన మూడు గంటల సమావేశంలో అందుకు తీవ్ర నిరసన వ్యక్తపరచినది.

అనారోగ్య కారణంగా సంత్ ఫతేసింగ్, మాస్టర్ తారాసింగ్ నేటి సమావేశంలో పాల్గొనలేదు

ఉప్పందాన్ని పూర్తిగా అమలు పరచి, ఎన్నికలకు అకాలీలకు మధ్య నామినేషన్లను పరిష్కరించాలని కార్యవర్గం కేంద్ర ప్రభుత్వాన్ని కోరినదే తిరిగి ఇటీవల కొందరు అకాలీలను అరెస్టు చేసినందుకు విచారాన్ని ప్రకటిస్తూ ఈ విషయంపై ప్రధాని నెహ్రూ, రక్షణ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో సంప్రదింపులు జరిపి, వారి లోక్యాన్ని కోరాలని కార్యవర్గం నిర్ణయించినది

ఎన్నికల ప్రణాళిక రచనకు ఏర్పాటు

అకాలీదళం ఎన్నికల ప్రణాళికను రూపొందించి తిరిగి కార్యవర్గ సమావేశం జరిగినప్పుడు ముసాయిదాను దాని అమోదానికి సమర్పించాలని ఆదేశిస్తూ కార్యవర్గం ఒక ఉపసంఘాన్ని నియమించినది.

అకాలీదళ్ కార్యవర్గ సభ్యులు ఎన్నికలలో పోటీ చేయదలచిన వారు వరకూస్తులు పంపుకోవాలని కూడా కోరినది.

డిసెంబర్ 16 నుంచి 18 వరకూ జలంధర్‌లో అకాలీదళం 13వ వార్షిక మహా సభలు జరపాలని నిర్ణయించారు.

రాజకీయ సన్యాసానికి ఒప్పుకోనటంకల్ల

శ్రీ సంజీవరెడ్డిపై కేరళ ముస్లింలీగ్ అధ్యక్షునివిసుర్లు

కాలికట్ అక్టోబర్ 15

కేరళలో వున్న 30 లక్షల ముస్లింలు యావన్మందినీ పైలాలో పెట్టినప్పటికి ముస్లింలీగ్ రాజకీయ సన్యాసానికి ఒప్పుకోదని, రాష్ట్రముస్లింలీగ్ అధ్యక్షుడు బషీర్ తంగల్ నిన్నరాత్రి అన్నారు

రాబోయే పార్లమెంటు ఎన్నికలలో లీగ్ తన్నుకో పోటీ చేయగలదని, గెలుపు ఓటమిలతో నిమిత్తంలేకుండా లీగ్ రాజకీయాలలో పాల్గొంటూనే ఉండగలదని ఆయన అన్నారు.

లీగ్‌తో తాము పొత్తుపెట్టుకో మని కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ నిజలింగప్పకు చేసిన ప్రకటనకు సమానమిస్తూ తంగల్ ఏమోదోద్యమ సమయంలో కాంగ్రెస్ లీగ్ సహాయాన్ని కోరినదని, లీగ్ కాంగ్రెస్ వద్దకు సహాయం కోరుతూ వెళ్ళలేదనీ విషయం మరివిశదాన్నారు.

కుట్టిచిరలో ఇటువంటి ఉపఎన్నికలలో గెల్చిన లీగ్ అభ్యర్థికి సన్మానం చేయడానికి ఏర్పాటైన సభలో ప్రసంగిస్తున్న తంగల్ ఈ 18 నెలలలో కాంగ్రెస్ అధ్యక్షుడు వైఖరి మారటానికి కారణ మేమిటన్న ప్రశ్నించారు. "లీగ్‌కీకు అంటారాసివారై మీరుమాకు అంటరానివారే. మేమే మిమ్మల్ని చేరతీసి ఉండకపోయి నట్లయితే ఈ నాడు మీరిక్కడ ఉండేవారే కారు" అని ఆయన విసుగు పడినారు.

కాంగ్రెస్ పట్ల అనుసరించదగు వైఖరిపై లీగ్ నిర్ణయం

కేరళ ముస్లింలీగ్ కౌన్సిల్ నేడిక్కడ సమావేశం జరిపినప్పుడు ఇకమీదట కాంగ్రెస్ తమపట్ల ఏ వైఖరిని అవలంబిస్తే తామూ అదే విధానాన్ని అనుసరించాలని నిర్ణయిస్తూ తీర్మానం ఆమోదించినది.

కార్యదర్శి నియామక సమస్యలో కొత్త పేచీ

తూర్పు-పశ్చిమ రాజ్యాలమధ్య అభిప్రాయభేదాలు

ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 15

సమితి కార్యదర్శి నియామకంపై కొత్త పేచీవచ్చినట్లు కనిపిస్తుంది.

కార్యదర్శికి సలహాదారుడుగా ఒక పశ్చిమ యూరపియన్ వ్యక్తినిని నియమిస్తే, ఒక తూర్పు యూరపియన్ సలహాదారునికూడా నియమించి తీరాలని రష్యా ఉప విదేశాంగమంత్రి శ్రీ వెనిడెన్ తోరిన్ పట్టు బడుతున్నారు.

పశ్చిమయూరపియన్ వ్యక్తినిని ఇచ్చి బ్రిటన్‌తో సహా తమ ప్రతినిధి ఉండాలని పట్టుబడుతూ రష్యాప్రతిపాదనను నిరాకరిస్తున్నారు.

సమితి బడ్జెట్‌లో 4 వ వంతు ఖర్చును భరించే రాష్ట్రాలకు భద్రతామండలిలో యిద్దరు శాశ్వత ప్రతినిధులు ఉండాలని వీరి వాదం. సమితి స్థాపనకు కారకులైన కొందరు సభ్యులకు ఒక వ్యక్తినిని పాలక సంఘంలో ఉండాలంటున్నారు.

విలేకరులతో రష్యా ప్రతినిధి మాటాడుతూ, సమితి సచివాలయానికి సంబంధించిన విషయంలో వీటోహక్కును ప్రయోగించి మన్నారు సమితి అధికారుల కార్యక్రమాలపై తమకు ఎలాంటి సలహాలుండవని వివరించారు. కార్యదర్శి సలహాదారుల భద్రతా సంఘం నామినేట్ చేయాలని తాను పూర్వం చేసిన సూచనను కూడా ఆయన వదిలేశారు.

స్వతంత్రపార్టీ ఆశయాల ప్రచారం

బాధ్యత కార్మికులదేనని శ్రీ రత్నస్వామి వివరణ

నిజాంపురాబాదు, అక్టోబరు 15

స్వతంత్రపార్టీ అధిర్భావం, ఆశయాలు సామాన్య మానవుణ్ణి ఆకర్షిస్తాయనీ కనుక ఆ అధర్మాలను, ఆశయాలను ప్రచారం చేయవలసిన బాధ్యత కార్మికులదేనని స్వతంత్రపార్టీ కార్యకర్తల సమావేశంలో వర్ణించినట్లు ఆదార్య రత్నస్వామి అన్నారు

వచ్చే జనరల్ ఎన్నికలలో స్వతంత్ర పార్టీ కనీసం నాలుగు రాష్ట్రాలలోనైనా అధికారంచే జక్కించుకో గలదని తాను నమ్మినా నన్నారు.

ప్రకాశం నగర్ బేగంపేట బొలారం తదితర దూరప్రాంతాల నుంచి కూడా కార్యకర్తలు వచ్చి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పశేమూర్ అక్టోబరు 15

గత 24 గంటలలో జరిగిన పోరాటాలలో ఇద్దరు కూలీ 4 గురు మృతి చెందినట్లు మరికొంతమంది గాయపడినట్లు తెలుస్తున్నది.

పంచాంగం

సోమవారం

16 అక్టోబరు 1961

శ్రీ నల సం॥ర అశ్వయుజ శుద్ధ సప్తమి రాత్రి 10-54 వరకు, పూర్వాషాఢ రాత్రి 3-53 వరకు వర్జ్యం వగలు 1-56 మొదలు 3-29 వరకు.

వ్యాపారస్తులకు — వెండిబంగారాలు నిలకడ వర్తి నూలు వరుదురుకుగా ఉండును. సూర్యోదినసులు సాయంత్రం మందగించును వనువు, వెలం తేజ, ధాన్యాలు అవరాలు నిలకడ.

రైతులకు . వ్యవసాయపు పనులకు అనుకూలము కాదు.

మంచిచెడ్డలు .— ప్రయాణాలకు, వృత్తి వ్యాపార అభివృద్ధికి, యంత్రములు, వాహనములు కొనుట, అమ్ముటకు డబ్బు లోవాదేవాలకు గవర్నమెంటు పనులు సవరించుకొనుటకు శుభ కార్యనిర్ణయాలకుప్పెళ్ళు లేషన్‌కు మంచిది.

అదృష్టసంఖ్యలు :— 7-1-6

రోడ్డు రవాణా కార్మికుల సభ

గుంటూరు, అక్టోబర్ 15

ఆంధ్ర రోడ్డు రవాణా జాతీయ కార్మిక సంఘం ఆధ్వర్యాన రోడ్డు రవాణా కార్మికుల సభ యీ నెల 10న జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఆంధ్రా శాఖ) నిర్ణయించిన వారోత్సవ కార్యక్రమాల సందర్భంలో ఫేమస్ లీఫ్ టొబాకో కంపెనీలో శ్రీ తమ్మా రంగారెడ్డిఅధ్యక్షతన జరిగింది.

వి. యల్. టి. జి. సిబ్బంది సంఘ కార్యదర్శి శ్రీ వి. విరుమలరావు, షేక్ హుశేన్ ప్రసంగించారు.

1957కు పూర్వం ఉన్న జీతాలన్నీటినే అందరికీ వర్తింప చేయాలనీ పూర్తి జీతంతో కనీసం 25 శాతం పెండింగ్ యజమానులను కోరుతూ తీర్మానించారు.

న్యాయస్థానంలో లేటు పేయెర్సు దావా

ఇండ్ల పన్నుల వసూలు తాత్కాలికంగా నిలుపుదల

ఏలూరు, అక్టోబరు 15

ఏలూరు మ్యునిసిపల్ పన్నులు చెలించు తమము (రేట్ పేయర్స్ అసోసియేషను) వారు ఈ మధ్యనే వివరితముగా పెంచిన యిండపన్నులు న్యాయబద్ధము కావనియు పాతరేట (వ్యాకారమే పన్నులు వసూలు చేయవలయుననియు ఏలూరు మునసబు కోర్టులో దాఖలు పరచిన పిటిషనును కోర్టు వారు ఆమోదించి సదరు పిటిషనును పెండింగులో నుంచి తాత్కాలికముగా ఇన్జక్షను ఆర్డరులను జారీచేశారు.

సుధా ఆయుర్వేద కళాశాల

హైదరాబాద్, అక్టోబర్ 15

శుద్ధాయుర్వేద కళాశాలను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయవలసిందిగా శాసనసభ్యులు శ్రీయుతులు ఆర్. కామయ్య, వి. కుమారయ్య నాయకత్వాన విద్యార్థి ప్రతినిధి వర్గం ఆరోగ్యమంత్రిని కలుసుకొని కోరారు.

ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి మంత్రి శ్రీ వి. వి. జి. రాజు వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

త్వరితగతిని ఉత్తరాలబట్వాడా కొనసాగడానికి మెయిల్ బాగ్‌లను తోన్నుకు చేరుస్తున్న ఉద్యోగులు.

తృతీయ ప్రణాళికలో హార్స్లీకొండలకు రు. 19 లక్షలు కేటాయింపు

గవర్నరు విశ్రాంతిభవనానికి ప్రణాళికా మంత్రిచే శంకుస్థాపన

తిరుపతి అక్టోబరు 15

హార్స్లీ కొండలను అన్ని విధాల విదేశ స్వదేశ యాత్రీకులకు ఉపయోగంగా ఉండేటట్లు అభివృద్ధి చేయాలని పలువురు సభ్యులు ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డికి సూచించారు.

ఈ నెల 9 న హార్స్లీ కొండపై గవర్నరుసర్క్యూట్‌హౌస్(విశ్రాంతిభవనాని)కి శ్రీ రంగారెడ్డి శంకుస్థాపన చేశారు. అనేక మంది వర్తములు యీ సభకు హాజరైనారు.

సమాచార, పౌరసంబంధాల శాఖ రైరెక్టరు శ్రీ నరేంద్ర లూథర్ మంత్రికి, అతిథులకు స్వాగతం చెప్పారు. యాత్రికుల సౌకర్యార్థం ప్రభుత్వం రు. 13 లక్షలు కేటాయించారనీ, తృతీయ ప్రణాళికలో మరికొంత మొత్తం కేటాయించబడగలదనీ ఆయన అన్నారు.

చిత్తూరుజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎ. బలరామిరెడ్డి మాటాడుతూ, హార్స్లీ కొండలకు యాత్రికులను ఆకర్షించేందుకు ఒక పిల్లల పాఠశాలను ఏర్పాటు చేయడానికి జిల్లా పరిషత్తు తీర్మానించినా, ప్రభుత్వం యింతవరకు దానిని మంజూరు చేయనందుకు విచారించారు.

విస్తరణ శిక్షణ కేంద్రం, పిల్లల పాఠశాల మొదలైన కొన్ని ప్రభుత్వ సంస్థలను ఇక్కడ నెలకొల్పడం అవసరమని శ్రీ యన్. పి. చెంగల్రాయనాయుడు అన్నారు. జిల్లాపరిషత్తు తీర్మానించిన పిల్లల పాఠశాలను ప్రభుత్వం మంజూరు చేయకపోతే, దానిని ప్రైవేటు సంస్థగా నెలకొల్పడానికి ప్రయత్నిస్తానన్నారు.

హార్స్లీ కొండల ప్రాముఖ్యాన్ని గుర్తించిన శ్రీ మెహిదీనవాజ్‌జంగ్‌ను కలెక్టరు శ్రీవి. కె. రావు అభినందించారు.

మంత్రి శ్రీ పి. రంగారెడ్డి సమాధానమిస్తూ, అధికారు అనధికారు యీ కొండల అభివృద్ధికై కృషిచేయాలన్నారు. తృతీయ ప్రణాళికలో రు. 19 లక్షలు యాత్రిక సౌకర్యార్థం కేటాయించారనీ దేశంలో యాత్రిక కేంద్రాల అభివృద్ధికై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కలసి కృషి చేస్తున్నాయనీ అన్నారు.

శ్రీ నరేంద్రలూథర్ వందన సమర్పణ చేశారు.

కో ఆపరేటివ్ ఇనస్పెక్టర్‌పై కేసు

రుజువు కాలేదన్న న్యాయస్థానం తీర్పు

ఏలూరు, అక్టోబరు 15

కోఆపరేటివ్ జూనియర్ ఇనస్పెక్టరు శ్రీ తణుకు లక్ష్మీ నరసింహారావు పై కేసును విచారించి ఆయనపై నేరం రుజువు కావందున ఆయన నిర్దోషి అని ఏలూరు అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ కె. అప్పారావు తీర్పుజారీచేశారు. శ్రీ లక్ష్మీనరసింహారావు సెర్యూలు, వెనుకబడిన జాతులఇనస్పెక్టరుగా నున్నప్పుడు, తాను బేవరం క్వారీ కూలీల కోఆపరేటివ్ సంఘమును స్థాపించి వర్గీయత్వమువారికే రిజిష్టరు చేయించెదనని అబద్ధము చెప్పి మోసము చేసి ముగ్గురు ప్రాపిక్యూషన్ సాక్షుల వద్ద రు. 250 చొప్పున వసూలుచేసెననియు సదరు సంతకమును రిజిష్టరు చేసినట్లు నమ్మించుటకు పోర్జరీ (దొంగ) దృవపత్రములను సృష్టించెననియు ప్రాసిక్యూషన్ వారి ఫిర్యాదు.

అసిస్టెంటు సెషన్సుజడ్జీ తగు విచారణ జరిపిన పిదప ప్రాసిక్యూషన్‌వారి సాక్ష్యము సందిగ్ధముగాను, సమ్మతి విధిగాను, యుండుటే గాక ముద్దాయిపై ఆరోపణలను ధృవపరచుటకు తగినంత ఆధారం లేదని ముద్దాయిని విడుదల చేస్తూ తీర్పు ఇచ్చారు.

(స్వ. వి.)

భారతీయసంస్కృతిసభల పదకొండవ వార్షిక సమావేశాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

రాజమండ్రి, అక్టోబరు 15

ఆశ్వయుజశుద్ధ పాడ్యమి జయవారం రోజున - గీతభవనంలో - డాక్టర్ టి. కనకరాజుఅధ్యక్షతను, భారతీయ సంస్కృతి సభల పదకొండవ వార్షికవ్యాసంగములు, భారతీయ జనసంఘాధ్యక్షులు శ్రీ అవసరాల రామారావుచే ప్రారంభించబడెను. పదకొండు సం॥ లుగా వర్తిస్తూ యీ సభల నిర్వహిస్తూవున్న భాషా సేవకులు శ్రీ రంప శంకరశాస్త్రి స్వాగతమిచ్చారు; శ్రీ అవసరాల తమ ఉద్దేశకర ప్రసంగంలో భారతీయులంతా వేదశాస్త్ర ఉపనిషత్తుల చదివి (తెలుగు అనువాదాలైన సరే) అనలు మన సంస్కృతి యిది అని గర్వంగా చెప్పుకోదగ్గ జ్ఞానార్జన చేయాలని ఉద్బోధించారు. శ్రీ దక్షిణ సూర్యప్రకాశరావుకవిత్రయమునకుజోహారులర్పించారు పండిత వి. నరసింహము శతకకర్త వాఙ్మయమును గురించి ప్రసంగించారు. ఆచార్య దామెర వెంకటరావు మన సంస్కృతి ఎంత పురాతనమో -ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా మనది పోక ఎటు నిశ్చలంగా నిలచినదో వివరించారు. డాక్టర్ కనకరాజు యిట్టి సభల నిర్వహించి ప్రజా విజ్ఞాన వికాసానికి దోహదం చేస్తూవున్న శ్రీ శంకరశాస్త్రి ప్రశంసనీయుడన్నారు. శ్రీ శంకరశాస్త్రి వందన అర్పించారు.

కోటబొమ్మల ఆయిల్ మిల్లు వ్యవహారాలు

ప్రభుత్వఅప్పీలు హైకోర్టు త్రోసివేత

హైదరాబాద్ అక్టోబరు 15

కోటబొమ్మల ఆయిల్‌మిల్స్ లెక్కలను పరిశీలించే నిమిత్తం పన్నిన పేల్సుటేక్సు అధికారుల బృందంపై అత్యాచారం జరిపారని నేరంపై నిర్బంధంలోఉన్న యజమానులను విడుదలచేస్తూ శ్రీకాకుళం జిల్లా అదనపు సెషన్సుజడ్జి ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీలును హైకోర్టు త్రోసివేసింది.

ఎగవేసిన పన్నులను వసూలుచేసే ప్రత్యేక పేల్సుటాక్సు అధికారి శ్రీ వి. రంగమూర్తి మరో ఇద్దరు అధికారులతో 1958 నవంబరు 2వ తేదీ సాయంత్రం గం. 7-15 నిముకు కోట బొమ్మ ఆయిల్ మిల్స్‌కు లెక్కలు తనిఖీ చేసే నిమిత్తం వెళ్ళారు. దీనికి సంబంధించిన రికార్డు ఓడలో ఉన్నదనీ, దాని తాళం చెవులు గుమాస్తా వద్ద ఉన్నవనీ,అతను వెళిపోయాడనీ అధికారులకు యజమానులైన గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కోరాడ వెంకట రమణయ్య తెలిపారు

యజమాని తన నోదరుల సహాయంతో లెక్కలు తనిఖీకి వేచిఉన్న అధికారులను కొట్టి గం. 2 లకు బయటకు నెట్టివేశారు.

కార్య నిర్వహణలో ఉన్న ప్రభుత్వోద్యోగులపై అత్యాచారం చేశారనే నేరంపై శ్రీకాకుళం సెషన్ కాన్ మేజస్ట్రేట్ బెయిలుకు ఒప్పుకోకుండా 6నెలల కఠిన శిక్ష విధించారు.

ముద్దాయిల అప్పీలును పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా అదనపు సెషన్సు జడ్జి ముద్దాయిలను విడుదల చేస్తూ తీర్పు ఇచ్చారు.

సెషన్సు కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు చేసింది

ప్రాసిక్యూషన్‌వారి అభియోగం సరిగా లేదని హైకోర్టు తన తీర్పులో పేర్కొంది.

రాష్ట్ర ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఒ. చిన్నపురెడ్డి,ముద్దాయిల తరపున శ్రీయుతులు అడివి రామారావు, ఎ. సూర్యారావు, ఎ ఎస్. ఆర్. శాస్త్రులు వాదించారు.

ఆంధ్రచిత్రకళా పితామహునికీర్తి సమర్పణ

విరివిగా విరాళాలివ్వాలని కమిటీ విజ్ఞప్తి

రాజమండ్రి, అక్టోబర్ 15

ఆంధ్ర చిత్రకళా పితామహశ్రీ వరదా వెంకటరత్నం నిధి సమర్పణోత్సవ కమిటీ వారిలా ప్రకటిస్తున్నారు :

మాన్య శ్రీ వరదా వెంకటరత్నం 66 వ జన్మ దినం యీ అక్టోబరు 5 వ తేదీన జరిగినది. ఆ సందర్భము పురస్కరించుకొని శ్రీ వెంకటరత్నంగారికి నిధి సమర్పించుటకు కమిటీ నిర్ణయించింది. నిధి సమర్పణోత్సవం నవంబరు మొదటి వారములో జరపాలని ప్రయత్నాలు జరుపుతున్నాం.

నాలుగు దశాబ్దములుగా ఆంధ్ర చిత్రకళకు తన యావదుక్తిని ధారపోసి, స్వదేశీయ మమేర రామరాయచి త్రకళా శాల, గేలరీని తన యావదాస్తిని కైంకర్యముజేసి, వందలాది శిష్య సంతతిని దేశం నలుమూలలకు పంపిన యీ ఆంధ్ర చిత్ర కళా పితామహునికి సమర్పించే యీ నిధికి యావదాంధ్ర ప్రజలె కాకుండా, ప్రవాసాంధ్రులు - కళాకారులు- అందరూ చేయూతనిచ్చి-తమకు తోచిన విరాళములు పంపి యీ మహోత్సవమును జయప్రదం చేయుకోరుతున్నాం.

విరాళాలు పంపు దాతలు శ్రీ రావు వెంకటరావు (ప్రెటరర్) అడ్డ మాస్టర్, నవభారత గురుకులం, రాజమండ్రికి పంపవలెనని విజ్ఞప్తి.

ప్రజాస్వామ్యంలో విశ్వాసంలేని పార్టీ

జనసంఘంపై శ్రీ బ్రిజ్‌మోహన్ విమర్శ

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి, అక్టోబరు 15

భారతీయ జనసంఘం యొక్క అశయాలూ- నినాదాలూ - రాజకీయ ఎత్తుగడలూ దేశంలో మత విద్వేషాన్ని రగుల్కొలేవిగానూ - మత కలహాలు తెచ్చేవిగానూ వున్నవని అఖిల భారత యువజన కాంగ్రెసు అధ్యక్షుడు, ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు అయిన శ్రీ బ్రిజ్‌మోహన్ విమర్శించారు. హిందూసంస్కృతి నరంతకులుగా పిలిచే నినాదం ఎట్లు వాస్తవంగాదో వివరించారు.

జనసంఘం - రాష్ట్రీయ స్వయం సేవక సంఘరయొక్క నిర్మాణమన్నారు. హిందూ సంఘానికి ప్రమాదం అనే నినాద మిచ్చి తద్వారా బలం పుంజుకోవటం - వీరి ఎత్తు అన్నారు. అసలది ప్రజాస్వామిక పక్షం గాదన్నారు.

అఖిల భారత యువజన కాంగ్రెసు అధ్యక్షుడు ఢిల్లీ ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడూ అయిన శ్రీ బ్రిజ్‌మోహన్, ప్రదేశ యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పొన్నల రాధాకృష్ణరెడ్డి, శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి ప్రభృతులతో కలసి గురువారం ఉదయం హైదరాబాదు, పూర్వీ పానింజరులో దుక్కిడకు వచ్చారు. గోదావరి పైనమలో వారికి శ్రీ ఆకుల సుబ్బారావు (ఏ. కాం. ఉపాధ్యక్షులు), శ్రీపోతుల వీరభద్రరావు (మాజీ చైర్మన్), శ్రీమారిన పాపాజీరావు- శ్రీ పాలాటి అప్పారావు (జి. యు. కాం. కార్యదర్శులు), కల్నల్ రాజు (లోకసభ సభ్యుడు), శ్రీ పొన్నాడ చలపతిరావు (స. యు. కాం. కార్యదర్శి) తదితర యువజన కాంగ్రెసు ప్రతినిధులూ మనస్వాగత మిచ్చారు.

మధ్యాహ్నం రహదారి బంగళాలోని తమ మకాము లో జిల్లాలో పలుతావుల నుంచి వచ్చిన యువజన కాంగ్రెసు కార్యకర్తలతో సంప్రదింపు సమావేశం జరిపారు. కల్నల్ రాజు నేతాజీ ఆరోగ్యాళ్ళ మంలో విందారగించారు.

సాయంత్రం గాంధీ కుటీరంలో శ్రీల దసరా ఉత్సవాల దేవీ నవరాత్రి కళారాధన సభలో పాల్గొని ప్రసంగించారు. శ్రీమతి కవితాలక్ష్మీ శర్మ అధ్యక్షత వహించారు. కళాశాల అధ్యాపకురాలు శ్రీమతి జి. పుల్లమాంబ కళోపాసనపై ప్రసంగించారు. శ్రీమతి సుమిత్ర, శ్రీమతి వేలూరి కామేశ్వరమ్మ గానం చేశారు. శ్రీ పెన్నేటి సత్యనారాయణ (నిర్వాహకులు) వీరి ముగ్గురకూ బహుమతులు కాల్వలిచ్చి సత్కరించారు.

తర్వాత విశ్రాంతిహాలులో కల్నల్ దాట సత్యనారాయణరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో "జాతీయైక్యత- జాతీయాభివృద్ధి" మీద శ్రీ బ్రిజ్‌మోహన్ ప్రసంగించారు.

వీరి ఆంగ్ల ప్రసంగాన్ని శ్రీ మంచిరాజు వందశ్రేశ్వరం తెలుగున కనువదించారు.

శ్రీ రాధాకృష్ణరెడ్డి యువజన కాంగ్రెసు కార్యకలాపాల సమీక్షించారు. కొలుత శ్రీ మారిన పాపాజీ స్వాగత మిచ్చారు. శ్రీ పాలాటి అప్పారావు వందనసమర్పించారు.

విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం

సేట్ లోదురాంచి ప్రారంభోత్సవం

నిర్మల్, అక్టోబరు 15

గాంధీజయంతి రోజున స్థానిక వర్తక సంఘ అధ్యక్షుడు సేట్ లోదురాం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

అధికారులు, అనధికారులు పలువురు హాజరైనారు. జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ పి. వర్నారెడ్డి అధ్యక్షత వహించారు. సేట్ లోదురాం, సేట్ నీకారాంలు యీ కేంద్రానికి పెట్టుబడి చెరి ఒకవల్లా ఇస్తామని యీయం ఇస్తామని ప్రకటించారు.

ప్రస్తుతం 40 మంది విద్యార్థులకు యీ సౌకర్యం కల్పించారు.

సేట్ లోదురాం, రెవరెండ్ పి. జి. ఎరి, శ్రీ నరసింహారావు, నిర్మల్ వండిట్ సుదర్శనరావు, ఖాజా అబ్దుల్ గఫూర్ బాలికోన్నత పాఠశాల శ్రీమతి హెడ్మాస్టరు హాజరు ఉన్నిసాబేగం ప్రసంగించారు. శ్రీమతి హాజరు ఉన్నిసాబేగం సేవలను అధ్యక్షుడు శ్రీ నరసారెడ్డి, ప్రసంశించారు.

ద్వారకాపేటలో రజక బాలిక హత్య

ఒకస్త్రీతో 3 గ్గురు హరిజనుల నిర్బంధం

మహబూబాబాద్, అక్టోబర్ 15

9 సంవత్సరాలు- వయస్సుగల రజక బాలికను హత్యచేసి బావిలో పడవేసి ఉంటారనే అనుమానంపై నరసంకుపేట మైలు దూరంలోగల ద్వారకాపేట హరిజనులను ఒక స్త్రీతోసహా ముగ్గురిని నిర్బంధించినట్లు తెలుస్తున్నది. గత సెప్టెంబరు, 24 న తప్పిపోయిన ఈ బాలిక శవం ద్వారకాపేట హరిజన గృహాల మధ్య ఉన్న బావిలో సెప్టెంబరు, 27 న బయటపడింది. 4 వందల విలువగల నగలు ఈమె ధరించిందనీ, ఆ నగలు హరిజనుల వద్ద నుండి పోలీసులు స్వాధీనపరచుకొన్నట్లు తెలుస్తున్నది.

నర్సంపేట అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. గుర్నాథరావు ఈకేసులో దర్యాప్తు జరుపుతున్నారు.

గాంధిజీపై గోష్ఠి

సంగారెడ్డి, అక్టోబరు 15

సంగారెడ్డిలో గాంధీజీజయంతిసందర్భంగా స్థానికజిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2 వ తేదీ సాయంత్రంజరిగిన గోష్ఠికి జిల్లా కలెక్టర్ శ్రీ టి. యన్. శేషూర్ అధ్యక్షత వహించారు. సమావేశానికి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు స్వాగతం పలికారు. సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ పి. రామచంద్రారెడ్డి గాంధిజీ ఆదర్శాలు ఆచరణలో జరిగటంలేదని ప్రజలో శ్రద్ధలొసిస్తుందనీ దేశాభివృద్ధికి అదిమంచిది కాదని అన్నారు.

గాంధీజీ జీవితంలో వివిధతత్వాలు జీవిత విధానాలపై ఉపాధ్యాయులు స్థానిక ప్రముఖులైన శ్రీయుతులు దేవి ప్రసాద్, అగమయ్య, మహ్మద్ హాలి, టి. వి. చారి, వెంకటచలం, వీరమలగొన్నారు. వాడ్గొన్నారు.

ప్రజాపార్టీఅధ్యక్షునికి ఇష్టత్యేకాధికారాలు

కార్యవర్గ తర్మానం

విజయవాడ, అక్టోబర్ 15

వచ్చే ఎన్నికలలో ఇతర పార్టీలతో చేనుకోవగల ఒడంబడికలపై శ్రీ తెన్నేటి విశ్వనాథంగారికి అధికారమిస్తూ, రాష్ట్ర ప్రజాపార్టీ కార్యవర్గం తీర్మానించింది.

విజయవాడలో జరిగిన ఈ సమావేశంలో, ఆయా ప్రాంతీయ సంఘాలతో సంప్రదించిన అనంతరం శాసన సభకు అభ్యర్థులను నిర్ణయించే హక్కుకూడా పార్టీ అధ్యక్షులకే యిస్తూ మరో తీర్మానం చేశారు.

ఎన్నికలకు రెండు మాసాల ముందుగా ఓటర్ జాబితా పూర్తి ప్రతిని ప్రకటించి, ఆ జాబితాలో మార్పులు చేయకుండా ఉండాలని ప్రభుత్వాన్ని ఈ కార్యవర్గం కోరింది.

ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్

రాజమండ్రి, అక్టోబర్ 15

రాజమండ్రి ఫ్రెండ్సు కల్చరల్ అసోసియేషన్స్ వారు గత ఆదివారం రాత్రి శ్రీ తిప్పీడు బులయ్య అధ్యక్షతను తమ వార్షికోత్సవం జరుపుకున్నారు. ఉత్సాహవంతులైన యువకులు పువయోగార్థం రాజమండ్రిలో ఒక నాటక రంగస్థలం అవసరమని అధ్యక్షులన్నారు. శ్రీ కోమూరి విశ్వేశ్వరరావు, శ్రీ పోతుకూచి సూర్యనారాయణమూర్తి (అడ్వకేటు), శ్రీ కొండి వల్లి భాస్కరరావు ప్రభృతులు రంగస్థల అలంకరణ- సూతన నాటకాల ప్రదర్శనలు శిక్షణ-ప్రదర్శన విషయాలపై ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ దారవిశ్వేశ్వరరావు వందన అర్పించారు.



చేతి పరిశ్రమలలో భారతీయ కౌశలాన్ని ప్రదర్శించే ఈ వస్తువులు పశ్చిమ బెంగాల్ కాటింపాంగ్ సెంట్రల్లో పెడుతో తయారయినవి.

గ్రామ ప్రాంతాలలో ఇంటింటికి ఉత్తరాలు బట్వాడా చేసే తపాలా ఉద్యోగి.

వామపక్షాలతో పొత్తుకు జనసంఘం విముఖత

కార్యదర్శి ఉపాధ్యాయ ప్రకటన

వరంగలు, అక్టోబరు 15

వచ్చే సాధారణ ఎన్నికలలో జన సంఘం ఏ వామపక్షంతోనూ పొత్తు కలుపుకోదని, జన సంఘ కార్యదర్శి శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ ఇక్కడ తెలిపారు

వరంగల్ జిల్లా భారతీయ జన సంఘ ద్వితీయ వార్షికోత్సవాలు నిన్ననే ప్రారంభమయాయి. మహాసభలకు ముందు కార్యవర్గం ఎన్నికల ప్రణాళికను ఆమోదించింది. ఈ సంఘంవారు శాసనసభకు 9 మందిని నిలబెట్టడానికి నిశ్చయించారు.

వరంగల్ పార్లమెంటు స్థానాలకుకూడా పోటీ చేయనున్నారు.

శ్రీ ఉపాధ్యాయ తమ గంభీరోపన్యాసంలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండిస్తూ, గడచిన రెండు పంచవర్ష ప్రణాళికలలో ప్రభుత్వం సాధించిన దేమీ లేదన్నారు.

"అర్థికంగా ప్రజల స్థితి మెరుగు కాలేదు. సాంఘికంగా పరిణామాలేమీలేవు. సాంస్కృతికాభ్యున్నతికి ఈ ప్రణాళికలు చేసే సహాయమూ లేదు. నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఉత్పత్తులు నానాటికీ క్షీణిస్తున్నాయి అన్నారు.

భారత విదేశాంగ విధానాన్ని విమర్శిస్తూ, "చైనా, పాకిస్తాన్, గోవాల విషయమై మన కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలు దేశ ప్రతిష్ఠకే భంగకరా"లన్నారు శ్రీ ఉపాధ్యాయ.

శ్రీ రామశర్మ అధ్యక్షత వహించారు. శ్రీ యల్. యస్. రాజు అభినందనలు తెలిపారు. జిల్లా అంతటి నుండి 250 మంది ప్రతినిధులు [illegible] వచ్చారు.

మంజీరానదిలో చిక్కుపడ్డవారికి ఆహార సరఫరా

విమానంద్వారా చేయటానికి ఏర్పాటు

హైదరాబాద్, అక్టోబర్ 15

మంజీరానదిలోని ఎడారిలో చిక్కుకొని పోయిన 13 మందికి ఆహార పదార్థాలను, దుస్తులను సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక విమానాన్ని నియోగించారు.

మెదక్ జిల్లాలోని ఈదూరు, ఈదుపాయల గ్రామాలు మంజీరా వరదలవల మునిగి పోయాయి. 13 గ్గురు ఒక ఎడారిలో చిక్కుకొని పోయారు.

మెదక్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఆర్. నరసింహారెడ్డితో స్థానిక పంచాయతీ అధ్యక్షుడు శ్రీ జగపతిరావు సంప్రతించగా ఆయన ఉపముఖ్యమంత్రి కె. వి. రంగారెడ్డితో సంప్రదించారు.

ఈలోపుగా యీ 13 మందిని రక్షించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ సహకార సమ్మేళనం

నవంబర్, 25 న ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 15

గన్‌పౌండ్రీలో కోఆపరేటివ్ యూనియన్ ఆవరణలో నవంబరు 25 వ తేదీ ఉదయం గం. 10 లకు ప్రారంభమయే ఆంధ్రప్రదేశ్ సహకార సమ్మేళనాన్ని ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం చేస్తారు. సహకారశాఖ మంత్రి శ్రీ కె. చంద్రహోళి అధ్యక్షత వహిస్తారు. మూడు దినాలపాటు జరిగే ఈ సమ్మేళన ఆఖరు రోజు 27 వ తేదీన, దానికి లక్షపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షత వహిస్తారు.

హైదరాబాద్ సెంట్రల్ కో-ఆపరేటివ్ యూనియన్, రాజమండ్రిలోని ఆంధ్ర నేట్ కోఆపరేటివ్‌యూనియనులసంయుక్త ఆధ్వర్యంలో ఈ సమ్మేళనం జరుగుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని సహకార సంఘాలూ సమ్మేళనానికి తమ ప్రతినిధులను పంపుతూ నవంబరు 5 వ తేదీలోగా ప్రతినిధి ఫీజు రు. 5 లు గన్‌పౌండ్రీలోని హైదరాబాద్ సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్‌కు పంపాలని, దాని అధ్యక్షుడు శ్రీ మాధవరావు అన్వారీ తెలుపుతున్నారు.

హైవేస్ కార్మిక సమస్యలు

కార్యదర్శి ప్రకటన

విజయవాడ, అక్టోబరు 15

ఆంధ్రప్రదేశ్ హైవేసు ఎంపాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ కె. గోపాలకృష్ణమూర్తి, హైవేస్ చీఫ్ ఇంజనీయరును 12-10-61న కలుసుకొని రాజమండ్రి, ఏలూరు, కృష్ణా, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, వర్కుషాపు డివిజనులలోని హైవేస్ కార్మికుల సమస్యలను గురించి తెలియచేశారు.

సూపరింటెండెంటు ఇంజనీయరు, హైవేస్‌కు సంబంధించి, ఏలూరు, విజయవాడ, కృష్ణా, వర్కుషాపు డివిజనల్ యింజనీయరు ఈ సమావేశంలో హాజరయినారు.

హైవేస్ కార్మికులను మేస్త్రీలు, మజదూరు, క్లీనరు, డ్రయివరు, వర్కుషాపు కార్మికులు, ఛాయంచేయటం, సర్వీసు విభిందనలపై ప్రభుత్వమునుండి ఆర్డరు రావాల్సి ఉందని, తెలియచేశారు.

భద్రాచలం పెకన్ కార్మికుల నవంబరు 1955 జీతాలు, రాజమండ్రి ఏజన్సీ డివిజను మేస్త్రీ జీతంలో నెల ఒక్కంటికి రు.20-లు తగ్గించు,ఏలూరు డివిజన్‌కు చెందిన స్ప్రెయిమన్ (చచ్చిపోయిన వారిని) జీతాలు సెక్యూరిటీ డిపాజిట్‌లు, ఒంగోలు డివిజన్‌కు చెందిన లారీ డ్రయివరువద్ద నుండి రికవరీ చేసిన 127.94 నుపై, ఒంగోలు డివిజన్ డ్రయివరును రివర్టు చేయటము, ఈ విషయాలపై డివిజనల్ యింజనీర్‌నుండి రిపోర్టులు రాగానే తగు చర్యలు తీసుకుంటామని చీఫ్ యింజనీయరు తెలియ చేసారు.

యుగోస్లేవియా అమెరికా సంబంధాలు

పునఃపరిశీలన చేయమని జాతీయరక్షణ మండలికి కెన్నెడీ సూచన

వాషింగ్టన్, అక్టోబరు 15

యుగోస్లేవియాపట, అమెరికా అనుసరించవలసిన ఆర్థిక సైనిక విధానాల పునఃపరిశీలన జరుగుతున్నట్లు అమెరికా అధికార వర్గాలలో అన్నారు.

గత ఆగస్టులో బెల్గ్రేడులో తటస్థ రాజ్యాల సమావేశం జరిగిన పిమ్మట, అధ్యక్షుడు కెన్నెడీ యీ సమీక్ష వెంటనే జరపాలని జాతీయ రక్షణ మండలికి సూచించాడు. కెన్నెడీకి సలహా ఇచ్చే ఉన్నత స్థాయి సంఘం ఇది.

యుగోస్లేవియాతో తనకున్న సైనిక ఆర్థిక సంబంధాలపై యీ సంఘం పరిశీలిస్తున్నదని యీ వర్గాలలో అన్నారు.

ఇదివరలో యుగోస్లేవియాతో చేసుకొన్న సైనిక ఆర్థిక ఒప్పందాలను పునర్జీవింపచేయ ప్రస్తావనే లేదని వీరు ఎక్కాడించారు.

కూర్మపల్లి హత్యకేసు ముద్దాయిల విడుదల

ప్రాసిక్యూషన్ సరిగాలేదని జిల్లా సెషన్స్ జడ్జి తీర్పు

నిజామాబాద్, అక్టోబర్ 15

ప్రాసిక్యూషన్ అభియోగం సరిగాలేదని పేర్కొంటూ కూర్మపల్లి వాస్తవ్యుడు నర్సింగ హత్యకేసులో అరెస్టయిన గైని గంగ, గైని నరేసు అల్లుగ, గైని చిన్న [illegible] పెంగారి భీరాజు అనే నలుగురు ముద్దాయిలను విడుదల చేయవలసిందిగా నిజామాబాద్ జిల్లా సెషన్సు జడ్జి శ్రీ వి. రామలాల్ కిషన్ తీర్పు చెప్పారు

ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యం. గంగారెడ్డి, నిందితుల తరపున బోధన్ న్యాయవాదులు శ్రీయుతులు గులామ్ రసూల్‌దాని, అయిజాజ్ అహ్మదీలు వాదించారు.

హార్వర్డు యూనివర్సిటీ ప్రెసిడెంటు పర్యటన

విశ్వవిద్యాలయాల సందర్శనకు

న్యూఢిల్లీ, అక్టోబరు 15

హార్వర్డు యూనివర్సిటి ప్రెసిడెంటు డాక్టర్ నేథన్ ఎం. పుసీ నవంబరు 5 వ తారీఖు దేశం వచ్చి నెలరోజుల పాటు పర్యటించి భారత వి

లావోస్‌లో మితవాద స్థావరాలపై దాడులు

ఒకవంక చర్చలు, మరోవంక పోరాటం కొనసాగుతున్న స్థితి

హాంకాంగ్, అక్టోబరు 16

గతవారంలో లావోస్ ముగ్గురు రాకుమారులు సంప్రతింపులు జరుపుతున్న సమయంలో అతివాద, తటస్థ దళాలు రెండు యుద్ధాలలో మితవాద దళాలను ఓడించినవని పథేట్ లావోస్ ప్రతినిధి అన్నారు.

ముగ్గురు రాకుమారుల సమావేశంలో పాదింపలేక పోయిన దానిని మితవాదులు సైనిక దర్యల ద్వారా పాదించ దానికి ప్రయత్నిస్తున్నటు యీ వర్గానికి చెప్పారనీ పథేట్ వార్తా సంస్థ ప్రకటించింది.

సిరియాప్రభుత్వాన్ని భారతదేశం గుర్తించాలి

న్యూఢిల్లీ, అక్టోబరు 16

సిరియాప్రభుత్వాన్ని భారతప్రభుత్వం త్వరలో గుర్తించాలని సిరియాకోరుతున్నట్లు ఇక్కడిఅధికారవర్గాలలో పేర్కొనిస్తున్నారు కైరోలో ప్రెసిడెంట్ నాజర్ చేసిన ప్రసంగాల విషయం ఆక్కడి భారతరాయబారి వాటి అర్థమేమిటో అధికారికంగా వివరణ తెలుసుకున్నారు. త్వరితంగా సిరియాకో రాయబారిని మార్చుకోవడం మానేసి మానెయొచ్చుగాని, యీ విషయంలో అనవసరంగా ఆలస్యంచేస్తే సిరియాప్రజలు ప్రేక్షపూరితు అవడం ఖాయం. ఒక వింతవిషయం తేలిపోయింది ముఖ్యంగా తిరుగుబాటు సలని ఉత్కటపరిశం డమాస్కస్ మరొక సారి దౌత్యవంబంధా లేర్పరచుకొనే విషయంలో యింకా చాలాడబ్బు ఖర్చుపెట్టాల్సి ఉంటుంది. సిరియా యూజిప్టుల సమైక్యత జరిగింతరవాత సంయుక్త అరబ్ రిపబ్లిక్ తాను తీసుకున్న ఆక్షేపులోని సామానులు, వస్తువులు తిరిగి యివ్వవచ్చు లులా చెయ్యడంవల సుహృద్భావాన్ని స్థాపించుకొని, అరబ్ రిపబ్లిక్ సిరియాలో ఒక కృతజ్ఞతాపూర్వకమైన స్మృతిని కలిగించుకోగలుగుతుంది. ఎ. పి. ఎన్ యస్

ప్రాచ్య భాషా కేంద్రం

అక్టోబర్ 30న ప్రారంభోత్సవం

హైదరాబాదు, అక్టోబర్ 16

అజంజాలోని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో ప్రాచ్య భాషా కేంద్రానికి అక్టోబర్ 30న సాయంత్రం 6 గంటలకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి [illegible] ప్రారంభిస్తారు. (ఉ. ఎస్. ఎస్)

ప్రణాళికా వారోత్సవాలు

హైదరాబాదు, అక్టోబరు 16

క్రిందటి సంవత్సరం వలెనే యీమేరు కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రణాళికా వారోత్సవాలను సముచిత రీతిని జరుపుతారు. 1961 నవంబరు 1 వ తేదీ లగాయతు డిసెంబరు 7 వ తేదీవరకు యీ ఉత్సవాలను వివిధ జిల్లాలో అంచెల వారీగా నిర్వహిస్తారు.

ప్రణాళికా వారోత్సవాల సందర్భంగా యీ సంవత్సరం రాష్ట్రంలోని మూడు విశ్వ విద్యాలయాల కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇది యీ మేడాది కార్యక్రమాల విశేషాంశం. ఈ పోటీలు ఇంగ్లీషు తెలుగుభాషలలో జరుగుతాయి. ప్రథమంలో పీటిని జిల్లాస్థాయిలో జరిపి తర్వాత విశ్వ విద్యాలయ స్థాయిలో నిర్వహిస్తారు. అంతిమంగా జరిగే పోటీలు రాష్ట్ర రాజధానిలో జరుగుతాయి. పోటీలో గెలుపొందిన వారికి సమాచారశాఖ ఏర్పాటు చేసే అధ్యయన పర్యటనలో అవకాశం కల్పిస్తారు. రాష్ట్రంలోని వివిధ దర్శనీయ ప్రదేశాలకు యీ పర్యటనను ఏర్పాటు చేస్తారు బహుమతి గెలుచుకున్న కళాశాల జట్టుకు రన్నింగ్ షీల్డును కూడా ఇస్తారు. అంతే కాకుండా వ్యాసరచన పోటీలో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులకు కొన్ని బహుమతులుకూడా ఇస్తారు.

స్పీకర్ పర్యటన

హైదరాబాద్ అక్టోబరు 16

ఆంధ్ర శాసనసభ్యులు శ్రీ ఎ. కాశేశ్వరరావు అక్టోబరు 18 వ తేదీన సా 4.45 గంటలకు బెలుదేరి న్యూఢిల్లీ వెళ్తారు. అక్కడి నుంచి లక్నో వెళి అఖిలభారత శాసన సభ్య, జిల్లా సమావేశంలో పాల్గొని, వారణాసి, అలహాబాదు వెళ్ళి నవంబరు 4 వ తేదీన ఉ 9-25 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు

శాసనమండలి అధ్యక్షుని పర్యటన

హైదరాబాద్, అక్టోబరు 16

ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు అక్టోబరు 24 వ తేదీన రాత్రి 8.15 గంటలకు బైలుదేరి లక్నో వెళతారు. అక్కడ జరిగే శాసన సభాధ్యక్షుల సమావేశంలో పాల్గొని, అలహాబాదు వారణాసి దర్శించి 1961 నవంబరు 3 వ తేదీన ఉ 5-30 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

వజ్రాన్ని నరికేందుకు నూతన విధానం

లండన్, అక్టోబరు 16

500 ఏండుగా లేని ఒక క్రొత్త పద్ధతిని ఖండించే విధానంద్వారా తయారు చేయబడ్డ జెమ్ వజ్రాలు యిక్కడచూపించబడ్డాయి. బ్రిటిషువాళ్ళు కనిపెట్టిన యీ పద్ధతి యిప్పుడు చాలాదేశాలలో వాడుకలో ఉంది. ఇది తయారయేందుకు 12 సంవత్సరాలు పట్టింది. ఇది నగల పరిశ్రమలో ఒక నూతన యుగాన్ని సృష్టిస్తుందనుకుంటున్నారు.

పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాదు, అక్టోబర్ 16

చిత్తూరు జిల్లా పుత్తూరు తాలూకాలోని నారాయణ వరం పంచాయితీ అధ్యక్షుడు శ్రీ పి. వెంకటాద్రి చెట్టిని 1961 అక్టోబర్ 20 వ తేదీలగాయతు పంచాయతీ, పంచాయతీ కోర్టుల అధ్యక్ష పదవి నుండి తొలగిస్తున్నట్టు స్థానిక పరిపాలన శాఖ డైరెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు. యీ వెల 20 వ తేదీ నుండి యీ ఉత్తర్వు అమలులోకి వస్తుంది.

రాయలసీమలో శాశ్వత క్షామనివారణ

శ్రీ రాజగోపాలనాయుడు సూచన

హైదరాబాదు, అక్టోబర్ 16

రాయలసీమలో శాశ్వత క్షామ నివారణ చర్యలు చర్చించేందుకై కేంద్ర ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప త్వరలోనే ఇక్కడికి రావడానికి నిశ్చయించుకోవడం హర్షించదగిన వార్త అని స్వతంత్రపార్టీ శాసనసభ్యుడు శ్రీ పి. రాజగోపాల నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వరద నివారణ పథకంలో సూచించిన ప్రకారం ఇందుకు కావలసిన ధనాన్ని కేటాయించకపోతే రాష్ట్ర ప్రభుత్వం కాని కేంద్ర ప్రభుత్వంకాని యీ సమస్యను పరిష్కరించలేవనీ, హైదరాబాదులో జరిగే యీ సంభాషణలవల అంతగా ఫలితం ఉండదనీ, అందువల నిపుణులలో ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని నెలకొల్పి, తృతీయ ప్రణాళికలో ఒక సమగ్ర పథకాన్ని ప్రవేశపెట్టాలనీ శ్రీ నాయుడు అన్నారు.

గుంటూరులో స్వామి చిన్మయానంద ప్రసంగాలు

గుంటూరు, అక్టోబర్ 16

గుంటూరులో జనవరి 26 నుంచి స్వామి చిన్మయానంద మతానికి సంబంధించిన అంశాలపైన ప్రసంగాలు చేస్తారు. ఈ ప్రసంగాల కార్యక్రమానికి పట్టణంలోని గుజరాతీ వర్తకులు మరికొంతమంది ఏర్పాట్లు చేస్తున్నారు. (ఎ.ఎన్.ఎస్.)

హయాత్‌నగర్ మేలా వాయిదా

హైదరాబాదు, అక్టోబరు 16

హైదరాబాదు జిల్లాలోని హయాత్ నగర్‌లో అక్టోబరు 27,28,29 తేదీలలో జరగాల్సిన పంచాయతీ సమితి మేలాను, 1961 నవంబరు 12,13,14,15 కు వాయిదా వేశారు.



అమెరికా వారు సెప్టెంబర్ నెలలో ప్రయోగించిన మెర్క్యూరి ఉపగ్రహం నుంచి తీసిన భూమ్యోపరితలభాగం ఫోటోలు.

అభ్యర్థుల నిర్ణయంలో కాంగ్రెస్ ముందంజ

హైదరాబాదు, అక్టోబర్ 16

రాష్ట్ర శాసన సభ స్థానాలకూ పార్లమెంటు స్థానాలకూ పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా తయారయింది. కానీ తదితర రాజకీయ పక్షాల అభ్యర్థుల జాబితా ఇంకా తయారుకాలేదు.

రాష్ట్ర శాసన సభ స్థానాలకు 150 మంది అభ్యర్థులను కమ్యూనిస్టు పార్టీ నిలబెడుతుందని అశిస్తున్నారు. 115 మంది భారతీయ జనసంఘం అభ్యర్థులూ, 110 మంది స్వతంత్ర పార్టీ అభ్యర్థులూ, 50 మంది ప్రజా పార్టీ అభ్యర్థులూ, 50 మంది రిపబ్లికన్ పార్టీఅభ్యర్థులూ రాష్ట్ర శాసన సభ స్థానాలకు పోటీ చేస్తారని తెలుస్తున్నది.

హైదరాబాదు నగరం నుంచి తెలంగాణా జిల్లాల నుంచి మజిస్ ఇత్తెహాద్-ఉల్-ముస్లిమీన్ అభ్యర్థులు పోటీ చేస్తారు. ముస్లింలీగ్ అభ్యర్థులు కూడా పోటీ చేస్తారని తెలుస్తున్నది.

నగరంలోనూ జిల్లాలలోనూ ప్రతిపక్షాలు ఎన్నికల ప్రచారం ప్రారంభించాయి. బహిరంగ సభలు జరుపుతున్నాయి.

కలెక్టరులేని జిల్లా

గుంటూరు, అక్టోబరు 16

రాష్ట్రంలోని ప్రముఖజిల్లాలలో ఒకటైన గుంటూరు జిలాకు గత 5 నెలల నుంచీపర్మనెంట్ కలెక్టరు లేడు. ఈజిలా కలెక్టర్ శ్రీ జి.వి.ఎస్. మణినిమత్స్యశాఖ డైరెక్టర్‌గా హైదరాబాదుకు బదిలీచేసిన అనంతరం జాయింట్ కలెక్టర్ శ్రీ వి. కె. దొరైస్వామి కలెక్టర్ అధికారాలను స్వీకరించారు.

కలెక్టర్ అధికారాలుస్వీకరించిన శ్రీ దొరైస్వామి కలెక్టర్ పదవిని స్వీకరించేంతవరకూ తాత్కాలిక కలెక్టరుగా శ్రీ కార్వాన్ తుమార్‌ను రాష్ట్రప్రభుత్వం నియమించింది.

కొంతకాలంపాటు శ్రీ దొరైస్వామి ఇన్‌ఛార్జి కలెక్టరుగాను, శ్రీ నారాయణస్వామి జాయింట్ కలెక్టరుగానూ వ్యవహరించారు. శ్రీ దొరైస్వామిని, రోడ్డు రవాణాసంస్థకు బదిలీచేసిన అనంతరం శ్రీనారాయణస్వామిని ఇన్‌ఛార్జి కలెక్టరుగా నియమించారు.

సైకిళ్ల కొనుగోలుకై సిబ్బందికి ఋణాలు

నగరపాలకసంఘ స్థాయీసంఘం మంజూరు

హైదరాబాద్, అక్టోబరు 16

మునిస్టిరియల్ సిబ్బందిలోని 60 మందికి సైకిళ్ల కొనుక్కునే నిమిత్తం ఒక్కొక్కరికి రు.150 చొప్పున ఋణాలను నగరపాలక సంఘం స్థాయీసంఘం మంజూరు చేసింది.

ప్రజల విశ్వాసం చూరగొననిదే కర్తవ్య నిర్వహణ అసాధ్యం

మునిసిపాలిటీ సభ్యులకు గవర్నర్ హెచ్చరిక

ఖమ్మం, అక్టోబర్ 16

ప్రజల సంపూర్ణ విశ్వాసం పొందనంతవరకు మునిసిపాలిటీ తన విధులను విజయవంతంగా నెరవేర్చదని రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ మొన్న ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

ప్రజలే వారికి సంపూర్ణ సహకారాన్నిచ్చే నిజమైనస్నేహితులు అని గవర్నరు అన్నారు. ప్రజలకు చెడుగుచేసే వారి అమూల్యమైన సహకారాన్ని పోగొట్టుకోవద్దని గవర్నర్ హెచ్చరించారు. పక్షపాతబుద్ధిని త్యజించి ప్రజలందరినీ సమాన దృష్టితోవ్యవహరించాలనీ గవర్నర్ ఉద్బోధించారు.

తరువాత గవర్నర్ శ్రీ వేంకట లక్ష్మి హోటలుకు వెళ్ళి అక్కడ జిలా అధికారులు, జిలా పరిషత్తు సభ్యుల సమావేశంలో ప్రసంగించారు. ఉద్యోగులు, కర్షకులు, వర్తకులు, చేతి పనివారు, విద్యార్థులు అనే విభేదం లేకుండా మనం అందరమూ భారతీయులమే, అయితే ఒక స్వతంత్ర దేశం ఆలోచించవలసిన రీతిగా మన ప్రజలు ఆలోచించక పోవడంవల మనదేశం అనేక సమస్యలనెదుర్కొనవలసి వస్తున్నది. ఈ విషయంలో దోషం అందరిదీ అని అన్నారు. మనం అందరమూ భారతమాత బిడ్డలం. మనం మన దేశాన్ని గాఢంగా ప్రేమించాలి. మాతృదేవికృతజ్ఞులుగా ఉండనివారు ద్రోహి దేశం మొత్తం పురోగతిమీదనే వ్యక్తుల పురోగమనం ఆధారపడి వుంటుంది. దేశం ఏ ప్రాంతం అయినా వెనుకబడి పోవడిగా ఉంటే దేశం మొత్తం ప్రగతి దెబ్బతింటుందని గవర్నరు ప్రజలకు గుర్తుచేశారు.

సమావేశంలో స్త్రీల పాత్రను గురించి ప్రస్తావిస్తూ గవర్నర్, స్త్రీలు సర్వశక్తి సంపన్నులనీ, పురుషులను సుశిక్షితులుగా తయారు చేయడంలో వారి బాధ్యత అవశ్యమైనదనీ అన్నారు. పురుషులు సరియైన మార్గాన్ని అనుసరిస్తున్నారో లేదో కనుగొనడం వారి పని అన్నారు గవర్నర్ భారతదేశ గౌరవము, మర్యాద, ప్రమాణ పీఠిలో ఉన్నప్పుడు తమ ప్రాణాలను సైతం అర్పించడానికి సిద్ధమైన వీరపనితలను తలచుకొని భారతదేశం ఎల్లప్పుడూ గర్వపడుతుంది. అని అంటూ యీనాడు కూడా భారత నారీమణులు అవసరమైతే అటువంటి ఆత్మగౌరవాన్ని, స్వదేశాభిమానాన్ని ప్రదర్శించాలని ఉద్బోధించారు.

తరువాత శ్రీ వరదా శ్రీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి అక్కడ సుమారు ఒక గంటసేపు అన్నారు. దేవునికి అర్చనచేసి ప్రదక్షిణలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఖమ్మం జిలాలో మూడు రోజుల పాటు పర్యటించేందుకై యీ నెల 14వ తేదీన బయలుదేరి వెళ్తారు. దారిపొడుగునా అనేకచోట్ల గ్రామీణులు గుంపులుగా కూడి వారికి పుష్పమాలలు వేసి స్వాగతమిచ్చారు.

గవర్నరు తమ జసకు చేరుకున్న తర్వాత జిలా కలెక్టరు ఇతర జిలా అధికారులను గవర్నరుకు పరిచయం చేశారు. సాయంత్రం 3 గంటలకు వారు సాంఘిక ప్రతినిధులను కలుసుకొన్నారు. తరువాత స్థానిక మునిసిపల్ కార్యాలయాన్ని సందర్శించి మునిసిపాలిటీ సభ్యులను కలుసుకున్నారు క్రొత్తగా స్థాపించబడిన అగ్నిమాపక కేంద్రాన్ని కూడా గవర్నర్ సందర్శించారు.

కెన్నెడీ శాంతిదళంనుంచి అమెరికన్ యువతి రాజీనామా

లాగోస్, అక్టోబరు 16

నైజీరియా విద్యార్థులచే అవమానకరంగా భావించబడిన పోస్టుకార్డును వ్రాసినందుకుగాను, మిస్. మార్గరేట్ మిచిల్ మోర్ అనే అమెరికన్ యువతి కెన్నెడీ శాంతిదళంనుంచి రాజీనామా చేసింది. ఈ ఉత్తరాన్ని ఆమే వ్రాసింది.

పశ్చిమ నైజీరియాలోని ఇబదాన్ విశ్వవిద్యాలయంలోని తన గదినుంచి ఆమె అంతర్జాతీయమయి, లాగోస్‌లోని అమెరికన్ రాయబార కార్యాలయంలో తలదాచుకొన్నది.

త్వరలోనే ఆమె అమెరికా వెళ్లిపోనున్నటు తెలుస్తున్నది.

తన రాజీనామాను బహిరంగ లేఖ ద్వారా నైజీరియా విద్యార్థులకు పంపిస్తేటింది. పోస్టుకార్డులో వ్రాసిన అంశాలను ఉపసంహరించుకొంటూ క్షమాపణ కోరింది.

వరంగల్ జిల్లాలో న్యూట్రిషన్ పథకం

జిల్లాపరిషత్తు నాల్గవ స్థాయీ సంఘ సమీక్ష

వరంగల్, అక్టోబర్ 16

జిలాపరిషత్తు నాల్గవ స్థాయీ సంఘ సమావేశం కలెక్టర్ శ్రీ మెహిన్‌లిన్ పటేల్ అధ్యక్షతను అక్టోబర్ 18న జరిగింది. మహబూబాబాద్ పంచాయతీ సమితి ప్రాంతంలోని 10 గ్రామాలలో అమలు చేయబడిన న్యూట్రిషన్ పథకం గురించి సమీక్ష జరిగింది.

వాతావరణంలో ధార్మిక ధూళి పరిమాణం పెరుగుదల

సమితిరాజకీయ సంఘంలో పరిశీలన జరగాలని అభ్యర్థన

ఐక్యరాజ్య సమితి, అక్టోబర్ 16

గత మాసంలో వాతావరణంలో రష్యా సల్పిన అణ్వస్త్ర పరీక్షల ఫలితంగా పెరిగిన రేడియో ధార్మిక ధూళిని పరిశీలించేందుకై సమితి కీలక సంఘం ఒకటి నేడు పరిశీలిస్తుంది.

రేడియో ధార్మిక ధూళి ఎడతెగకుండా వ్యాపరించినందుకు మానవజాతికి ప్రమాదం వాటిలగలదని భయోత్పాతాన్ని, ఆందోళనను వ్యక్తీకరిస్తూ అన్ని ఖండాలకు చెందిన 21 దేశాలు ప్రత్యేక రాజకీయ సంఘంలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి.

అణుబాంబులకు గురైన కెనడా, జపానులు యీప్రతిపాదన చేయడంలో నాయకత్వం వహించాయి.

కెనడాలోని అనేక నగరాలలో రేడియో ధార్మిక ధూళిప్రసారం బాగా పెరిగింది.

శ్రీ జయాచారికి సన్మానం

హైదరాబాదు, అక్టోబరు 16

గుల్బర్గా నియోజక వర్గాన్నుంచి నగర పాలక సంఘసభ్యుడుగా ఎన్నికైన శ్రీ జయాచార్‌కునిన్న తుల్జాగూడాలో ఆ నియోజకవర్గ పౌరులు సన్మానంచేశారు.

తంతితపాలాశాఖలో సత్సంబంధాల దినోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 16

అఖిల భారత తపతిశాఖ సిబ్బంది సంఘంవారి సత్సంబంధాల దినోత్సవాన్ని నిజాంరాబాద్ విభాగంలోని 3. 4 తరగతుల సిబ్బందివారు నిన్న జరుపుకున్నారు. సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీస్ మైదానంలో ఈ ఉత్సవాన్ని పోస్టుమాస్టర్ జనరల్ ప్రారంభించారు. శ్రీయుతులు టి. జయత్, అనంత పద్మనాభన్, శమ్మన్న, గంగయ్య ప్రసాద్, పీటర్స్, దిమాంటీలు కూడా ప్రసంగించారు.

భారతదేశం స్వతంత్రమైన తర్వాత గత 14 సంవత్సరాలలో జరుగుతున్న రోజుకు 10 పోస్టాఫీసుల చొప్పున సుమారు 55 వేల పోస్టాఫీసులను నెలకొల్పుట జరిగినది. పైచిత్రంలో ప్రాసుకోటానికి కూడా సౌకర్యం కల ఒక సంచార పోస్టాఫీసును చూడవచ్చు. ఇటువంటి పోస్టాఫీసులు ఎన్నో కర్షాన నగరాలలో పని చేస్తున్నాయి.

వలసతత్వ నిర్మూలనకు మలయసియా పథకం

పార్లమెంటు ఆమోదానికి టంకు అబ్దుల్ రెహమాన్ విజ్ఞప్తి

కౌలాలంపూర్, అక్టోబర్ 16

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌తో తన మలయాసియా పథకంపై సంప్రదించేందుకుగాను నవంబరు 6న తను లండన్ వెళ్లనున్నట్లు నేడు పార్లమెంటులో మలయా ప్రధాని టంకు అబ్దుల్‌రహ్మాన్ ప్రకటించారు.

సింగపూరులోని బ్రిటిష్ రక్షణ స్థావరాలను నీలో రాజ్యాల కోసం బ్రిటన్ ఉపయోగించకుండా ఉండే ప్రాతిపదికపై యీ సంప్రతింపులు జరుగుతాయన్నారు.

సింగపూరు, బోర్నియో సారవాక్, ఉత్తర బోర్నియో ప్రభుత్వాలపై సార్వభౌమత్వాన్ని బదిలీ చేసి మలయాసియా సమాఖ్యను ఏర్పాటు చేయటమనేది వీరు పర్యించే రెండవ అంశం.

శ్రీ తుంకు 70 నిమిషాలు ప్రసంగించారు. సింగపూరు, బ్రూనే, ఉత్తర బోర్నియో, సారవాక్ మొదలైన 11 దేశాల సమాఖ్యను ఏర్పాటు చేయటానికి పార్లమెంటు ఆమోదాన్ని కోరారు.

ఈ భాగంలో సామ్రాజ్య వాదాన్ని అంతమొందించటానికే మలయాసియా అనే సూత్రాన్ని ప్రతిపాదిస్తున్నటు ఆయన చెప్పారు.

నైజీరియాలో కెన్నెడీ శాంతిదళం

వెంటనే తొలగించాలని విద్యార్థుల తీర్మానం

లాగోస్, అక్టోబర్ 16

నైజీరియా నుంచి తక్షణమే అధ్యక్షుడు కెన్నెడీ శాంతి దళాన్ని తొలగించి వేయాలనీ, వాలంటీర్ విషయమై అమెరికాతో చేసుకొన్న ఒప్పందాల నన్నిటినీ రద్దు చేసేయాలనీ, నైజీరియా విద్యార్థులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఆఫ్రికన్లను అవమాన పరచే విధంగా ఉన్న ప్రకటనలు గల ఒక పోస్టు కార్డును ఒక వలంటీరు ప్రచురించినందువల యీ అధిక్షేపణ జరిగింది.

ఈ శాంతిదళమంతా గూఢచారి దళమనీ దానిలోనినమ్మలంతా సామ్రాజ్య వాదుల ఏజెంటు యీ విద్యార్థులు విరసించారు.

ఈ వలంటీరు దళం చాలా ప్రమాదకారి అని మిగిలిన ఆఫ్రికా దేశాలకు తెలియ చేయాలని నైజీరియా అధ్యక్షుణ్ణి కోరారు.

ఇంగ్లీషుకు బదులుగా హిందీ ఉపయోగం

ఆచరణ సాధ్యం కాదని శ్రీ సి. దేశ్‌ముఖ్ ప్రకటన

మదురై, అక్టోబరు 16

హిందీని అంతర్జాతీయ భాష తదు గనుక ఇంగ్లీషుకు బదులు దానిని ప్రవేశ పెట్టడం ఆచరణసాధ్యంకాదని శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నేడిక్కడ అన్నారు.

హిందీ అంతర్జాతీయ భాష స్థాయి యీ విధంగా అందుకోగల్గిన వాటికి ఇతర భారతీయ భాషలు కూడా అదే స్థాయికి రావచ్చునని ఆయన అన్నారు.

మద్రాసు యూనివర్సిటీ గ్రంథాలయ భవనాలలో కొత్త కట్టడానికి ప్రారంభోత్సవం చేస్తున్న యూనివర్సిటీ గ్రాంథ సంఘం మాజీ అధ్యక్షుడు ప్రాంతీయ భాషలను బోధన భాషలుగా ప్రవేశపెట్టడాన్ని కూడా తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రాంతీయ భాషలో ఉపాధ్యాయులు సరిగా పాఠాలు చెప్పుతారని ఆయన అన్నారు.

ఈ విషయంలో విద్యా వేత్తలకునచ్చిన సంస్కరణలు అమలు పరచాలేకాని శాసన కర్తలకు నచ్చిన వాటిని కాదని ఆయన అన్నారు.

తూర్పుపారిస్ హోటళ్లలో 50 మంది ముస్లింల అరెస్టు

పోలీసులపై జరిపిన దౌర్జన్యం కారణంగా

పారిస్, అక్టోబర్ 16

ఇటీవల పోలీసులపై జరిగిన దౌర్జన్యాల కారణంగా తూర్పు పారిస్ లోని హోటళ్ళను బార్స్‌లోను 50 మంది ముస్లింలను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

ఒక ముస్లిం అల్జీరియా జాతీయ విముక్తి ఉద్యమానికి చెల్లింపు వలసిన డబ్బును చెల్లించ నందుకు గాను ఒక హోటలులో నలుగురు ముస్లింలు అతనిని న్యాయ విచారణ చేస్తూండగా ఆ నలుగురిని నిర్బంధించారు.

గీత పారిశ్రామిక సహకార సంఘం

హైదరాబాద్, అక్టోబర్ 16

ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక సహకార సంఘాల ఫెడరేషన్ యొక్క ప్రత్యేక వార్షిక సర్వసభ్య మహాసభ సరోజినీదేవి హాలులో అక్టోబర్ 29వ సాయంత్రం 4 గంటలకు జరుగుతుంది.

వ్యవసాయ మంత్రి పర్యటన

హైదరాబాదు, అక్టోబర్ 16

ఆహార వ్యవసాయ, కార్మిక, అటవీ శాఖలమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి అక్టోబరు 21 వ తేదీన ఉదయం 9 గంటలకు బయలు దేరి వరంగలు వెళారు. అదే రోజు రాత్రి 11-30 గంటలకు హైద్రాబాదుకు తిరిగివస్తారు.

మందలింపుతో పద్మనాభన్ విడుదల

పరువునష్టం దావాలో అడిషనల్ సెషన్స్‌జడ్జి తీర్పు

హైదరాబాదు, అక్టోబరు 16

పాసిక్యూటింగ్ ఎడిటర్ శ్రీ ఇ. వి. పద్మనాభన్‌మ నగర ప్రధాన న్యాయాధికారి అడిషనల్ సెషన్స్ జడ్జికూడా శ్రీ బి. భాస్కర్‌రావు నేడు విడుదల చేశారు. 500, 501, 502, నిబంధనలక్రింద (పరువు) నష్టం కల్గించే వార్తలను ప్రచురించడం శ్రీ పద్మనాభన్ చేరుచేసినట్టుగానే సెషన్స్‌జడ్జి పరిగణించారు. ఇదేప్రథమం అయినందున మందలించి విడిచారు. నేరారోపణలు కథనం : లంచగొండి కూపం (డెన్ ఆఫ్ కరప్షన్) కరపత్రాలను శ్రీ పద్మనాభన్ ప్రచురించారు. మాజీపిప్ ఎలెక్ట్రికల్ ఇంజనర్ వి. సోమయాజులు (మరణించి చాలాకాలమయింది) పైన శ్రీ పద్మనాభన్ 5 నేరారోపణలు చేశారు. పెకెండ్‌హాండ్ ప్రెంచిపోల్స్, టెపరేటింగ్ టెబ్స్, కొనగోలోమా గుణదలవద్ద వున్న భూముల కొనుగోలులోనూ అక్రమాలు జరిగాయని కరపత్రంలో శ్రీ పద్మనాభన్ ఆరోపించారు.

బనరేటింగ్‌టెబ్స్ కొనుగోలు విషయంలోనూ, గరివిడి మాంగనీస్ గనులకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం విషయంలోనూ శ్రీ పద్మనాభన్ తప్పుడుప్రాతలు వ్రాశారని సెషన్స్ జడ్జి అన్నారు.

అత్యవసరం అని అంటూ ప్రజలవద్దనున్న దర్శినియోగం చేయకూడదని ప్రకటనల్ని సెషన్స్‌జడ్జి మందలించారు. బనరేటింగ్ టెబ్సు కొనుగోలులో లాభకు రు 6 లక్షలు నష్టం వచ్చిందన్నారు.

నిందితుని తరపున శ్రీ పి. కె. సెహగల్, పాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. హనుమంతరావునాయుడు వాదించారు.

గంగానది నీటిమట్టం పెరుగుదల

రెండు నెలలలో 5వ సారి

వారణాసి, అక్టోబరు 16

రెండునెలలలో గంగానది నీటిమట్టం 5 వ సారి పెరగ వారంభించింది.

గత 24 గంటలలోను ఆకస్మాత్తుగా 4 అడుగులు పెరిగింది. ఇవాళ ఉదయం నీటి మట్టం 283.05 అడుగులున్నది. అంతే ప్రమాద స్థాయికి 75 అడుగులు మాత్రమే తక్కువగా ఉన్నది.

గంగానది ఇంకా పెరుగుతూనే ఉన్నది.

క్రీడాభూమి

డి.సి.ఎం. ఫుట్‌బాల్:

సెమిఫైనల్స్‌లో హైద్రాబాద్ సెంట్రల్ పోలీస్‌లైన్సు ఓటమి

సూజిల్రీ, అక్టోబరు 16

డి. సి. ఎం. ఫుట్‌బాల్ టోర్నమెంట్ రీత్యా సెమిఫైనల్స్‌లో నేడు కలకత్తాకు చెందిన మహమ్మడన్ స్పోర్టింగ్ జట్టు హైద్రాబాద్ సెంట్రల్ పోలీసు లైన్స్ జట్టును 5-3 స్కోరుతో ఓడించినది.

ఫైనల్స్‌లో మహమ్మడన్ జట్టు ఇక మద్రాసు రెజిమెంటల్ సెంటర్‌తో ఆడు ఫలితాన్నివట్టి అట మంచి చెడ్డలను లెక్క కట్టడానికి ప్రయత్నించినట్టయితే మనం తప్పుడుకిందికే వస్తాం.

ఎందుకంటే హైదరాబాద్ జట్టు ఆటనేడు మొదటినుంచి చివరిదాక ఉన్నత ప్రమాణంలో సాగినది అయినప్పటికీ సోరింగ్‌లో వారు వెనుకబడ్డారు

బాల్ ఎంతసేపు మహమ్మడన్ జట్టు గోల్ ప్రాంతాలలోనే ఉన్నది. అయినప్పటికీ వారి సెంటర్ ఫార్వర్డ్ షహబుద్దీన్ "హాట్ ట్రిక్" (మూడుగోల్సు సాధించి) చేసి తమ స్కోర్‌ను ఐదుకు పెంచగలిగాడు డి. సి. ఎం. ఫుట్‌బాల్

ముద్దులులేని మలయా

కౌలాలంపూర్, అక్టోబరు 16

ప్రస్తుతం బ్రిటన్‌లో అనేక ప్రగతిశీల సంస్థలు ఆమోదించిన పద్ధతి-నోటి పై నోరు పెట్టి ముద్దు పెట్టుకోవడం కనీసం ప్రస్తుత కాలంలో అనుభవించడానికి వీలేదు మలయాలోని రెడ్‌క్రాస్ అధికారులు సెయింట్ జాన్ అంబులెన్స్ వాళ్ళు యీ ఉత్కృష్టమైన వ్యాపకాన్ని పంచే పద్ధతి ఆసియాలో కుదరడన్నారు.

హామర్షెల్డ్ స్మృతివిచారణ

(1వ పేజీ తరువాయి)

పరిశీలన జరపాలని ఈ క్రింది అంశాలపై ప్రత్యేకంగా దర్యాప్తు కొనసాగించాలని తీర్మానం ముసాయిదా కోరుతున్నది

"ఎ" కావలా ఏర్పాటేనీ లేకుండా ఆ విమానం రాత్రిపూట ప్రయాణం ఎందుకు చేయవలసి వచ్చినది.

"బి" అది ఎన్‌డోలా చేరటంలో విపరీతమైన ఆలస్యం ఎందుకు జరగవలసి వచ్చినది.

"సి" ఎన్‌డోలా విమానాశ్రయంలోని ఓవర్‌తో విమానం పైలట్ మొదట సంప్రదించకుండా కొనసాగించి, తర్వాత పవర్‌తో సంబంధాలు తెగిపోయి విమానం కూలిపోయిన వార్త కొన్ని గంటలతర్వాత కాని తెలియనే అలా గైతే ఎందుకట్లా జరిగినది.

"డి" అంతకు పూర్వం సమితికి వ్యతిరేకంగా దర్యాప్తు గైకొంటున్నా ఒక విమానం కాల్పులకు గురిఅయి చెడిపోయిన తర్వాత ఆ విమానం తిరిగి ప్రయాణాలు సాగించడానికి వీలయిన స్థితిలో ఉన్నదా?

టర్కీ ఎన్నికలలో జస్టిస్ పార్టీ గెలుపు

అంకారా, అక్టోబర్ 16

టర్కీ ఎన్నికలలో రిపబ్లికన్ జనరల్ దుమువ్వలా "జస్టిస్ పార్టీ"కి పూర్తి మెజారిటీ లభ

బెర్లిన్ సమస్య రష్యా ఉద్దేశ్యాలకు గీటురాయి

బ్రిటిష్ ప్రధానిమాక్మిలన్ ప్రకటన

బెర్లిన్ అక్టోబర్ 15

బెర్లిన్‌పై రష్యా వైఖరివల్ల పాశ్చాత్య రాజ్యాల మధ్య పోరాటంలో కొత్తదశ ప్రారంభం కాగలదనీ రష్యా ఉద్దేశాలకు బెర్లిన్ సమస్య ఒక పరీక్ష అనీ బ్రిటిష్ ప్రధాని హారాల్డ్ మాక్మిలన్ కన్సర్వేటివ్ పార్టీ వార్షిక సమావేశంలో అన్నారు.

అనిచే అవకాశాలను తారవిడువకూడదన్నారు.

"ప్రాథమిక పశ్చిమ రాజ్యాలమధ్య సిద్ధాంతాలలో ఉన్న విభేదాలు మరోతరం వరకూ కొనసాగవచ్చు. ఇంకా అంతకన్నా ఎక్కువ కాలంకూడా కొనసాగవచ్చు. కొందరపాటువల్ల పశ్చిమ రాజ్యాలు దెబ్బ తినవచ్చు. మనం జయం పొందాలంటే, అధ్యాత్మిక శక్తుల ప్రభావంవల్ల కమ్యూనిజం దెబ్బతినేంత వరకూ వేచి ఉండాలి." అని ఆయన అన్నారు.

ఐక్యంగా ఉన్న యూరప్‌వల్ల కామన్వెల్త్‌కు ప్రయోజనం కలుగగలదని, తమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరిక విషయమై ప్రస్తావించి అన్నారు.

ఇతోటే దళాలం క్రొత్త కామన్వెల్త్‌కు పరీక్ష సమయమనీ, పాత కామన్వెల్త్‌ను స్థానంలో పొగించడం ఎంత అవసరమైందో కొత్త కామన్వెల్త్‌కు సహాయ పడటం అంతకన్నా అవసరమన్నారు

యూరప్, కామన్వెల్త్ ఒక దానికొకటి పోటీగా లేవనీ, ఈ రెండూ శాంతి, స్వాతంత్ర్యాల లక్ష్యాన్ని సాధించేందుకుతోడునీడగా ప్రయత్నిస్తున్న యాత్రికులవంటివనీ అన్నారు.

గత 13 నెలల్లోను ప్రపంచ పరిస్థితి తిగిలా పోయిందనీ ఇది యావన్మందికీ శుభకరంగా ఉందన్నారాయన.

పశ్చిమ రాజ్యాలు పట్టుదలతో తమవిధానాలను కొనసాగించాలన్నారు.

పోరాటం దీర్ఘకాలం సాగుతుందనీ, శాంతి ఓర్పుతో కొనసాగించాలనీ తెలిపి కొన్నప్పుడు, ఒత్తిడులు తగ్గించటానికి

అనిబిసెంట్ సేవా నిరతి

వలువురి ప్రశంసలు

ఏలూరు, అక్టోబరు 14

ఆకోకవగర్‌లోని దివ్యజ్ఞాన సమాజ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇటీవల జరిగిన సమావేశంలో డాక్టరు అనిబిసెంట్ జేసిన సేవా నిరతిని కొనియాడారు. శ్రీమతి పి. వి. రమణమ్మగారు (డిస్ట్రిక్టుగైడు కమిషనర్) అధ్యక్షతన ఈ సమావేశం రిజరిగింది. వలువురు పురప్రముఖులు మాట్లాడారు.

కోరుకొండ సైనిక పాఠశాల

విద్యార్థులకు ఉపకారవేతనాలు

హైదరాబాదు అక్టోబరు 15

(ఆంధ్రభూమి వ్రతినిధి)

కోరుకొండలోని సైనిక పాఠశాలకు ప్రభుత్వం యీ క్రింది ఉపకార వేతనాలను మంజూరు చేసింది.

వసంతరు 2,3 తేదీలలో వివిధ కేంద్రాలలో జరిగిన పరీక్షల ఫలితాలపై ఆధారపడి ఉపకార వేతనాలుంటాయి

రు. 209 లు ఆదాయంగల వారి విద్యార్థులకు రు. 2200 లు చొప్పున 16 గురికి, రు. 400 లోపు 200 పైన ఆదాయంగల వారివిద్యార్థులకు రు. 1725 లు చొప్పున 17 గురికి, రు 600 లలోపు రు. 400 లు పైన ఆదాయంగలవారి విద్యార్థులకు రు. 950 లు చొప్పున 17 మందికి, పెయ్యిరూపాయలలోపు ఆదాయంగలవారి విద్యార్థులకు రు. 75 లు చొప్పున 17 మందికి ఉపకార వేతనాలు ఇస్తారు.

వరదలవల్ల పంటలకు అపారనష్టం

బుల్దానాజిల్లా పరిస్థితి

బొంబాయి అక్టోబర్ 15

ఇటీవల వరదలవల్ల బుల్దానాజిల్లాలోని పంటలకు అపార నష్టం వాటిల్లిందని ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

అకోలా, బుల్దానా, తదితర పశ్చిమ విదర్భ ప్రాంతాలలో వరదలు తగిపోయాయి.

వరద బాధితులకు పునరావాసం కల్పించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

నగరంలో నేడు

సాయంత్రం గం 5-45 నిజాకు ఇండియన్ ఇన్‌సిట్యూట్ ఆఫ్ ఎకనమిక్సు ఆవరణలో పదీ ప్రొఫెసర్ల ఆర్థిక సహాయం అనే అంశంపై జాగారువసాగర్ ప్రొఫెసర్ ఆర్థిక సలహాదారు శ్రీ యస్ రామయ్య ప్రసంగిస్తారు.

Printed by K. R. Pattabiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36 Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastri.

జర్మనీ, బెర్లిన్ సమస్యలు

శాంతియుతంగా పరిష్కరించుకోవాలని నెహ్రూ జవాకీల వ కటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 15

జర్మనీ, పశ్చిమ బెర్లిన్‌లపై సంప్రదింపులద్వారా శాంతియుత పరిష్కారాన్ని సాధించాలనే ఆశాభావాన్ని భారత ప్రధాని నెహ్రూ, పోలండు అధ్యక్షుడు శ్రీ జవాకీ కలిసి సంయుక్తంగా చేసిన ప్రకటనలో వెలిబుచ్చారు.

సంపూర్ణ నిరాయుధీకరణలో అణ్వాయుధ పరీక్షలను ఒక భాగంగా పోలండు అధ్యక్షుడు తన ప్రభుత్వ లక్ష్యంగా సూచించాడు అణ్వాయుధ పరీక్షలను ఆపటం కొనసాగించకుండటం ఒకే చోట జరపటం మంచిదని వ్రభుత్వ నిశ్చయమైనట్లు తెలిపారు.

అక్టోబరు 27 నుంచి నవంబరు 2 వరకు రీజ్లీలోను, నవంబరు 3 నుంచి 9 వరకు కలకత్తాలోను, నవంబరు 7 నుంచి 13 వరకు మద్రాసులోను నవంబరు 10 నుంచి 16 వరకు బొంబాయిలో యీ ఉత్సవాలు జరుగుతాయి.

ఆలూరులో పులి

విజయవాడ, అక్టోబరు 15

పులివాతవడి గాయాలు తగిలిన కారణంగా ఆలూరు గ్రామస్థులు భాకన్నను ఇక్కడి ఆసుపత్రిలో చేర్చారు గ్రామ సమీపంలో సాయంత్రం పూట భాకన్నపై పులి దూకినట్లు, అక్కడి ఉన్న జనం ఆధ్యక్యం చూడగానే కేకలు వేయగా తెడరి పులి పారిపోయినట్లు తెలుస్తున్నది.

దోంగర్ గ్రామస్థులు పులిని బోనులో బంధించి అధికారులను వర్తమానం పంపగా అక్కడికి సమీప గ్రామంలో విడిది చేసిన విజయవాడు డివ్యూటీ కలెక్టర్ ఆ గ్రామానికి హుటా హుటిన వయనమై వచ్చి పులిని కాల్చి చంపినట్లు తెలుస్తున్నది

జకార్తాలో పత్రికలపై నిషేధం

జకార్తా, అక్టోబరు 15

జకార్తాలోని ఒక పర్యాయ దిన పత్రికను వారపత్ర మాసపత్రికలను నిషేధిస్తూ జకార్తా సైనికదళంవారు ఒక ప్రకటన చేశారు.

వసాతన మధ్యం దినపత్రిక "పౌర మాహా" తన పేరును లక్ష్యాలను మార్చుకొని క్రమప్రచురణ సాగించటం లేదని ఆరోపించారు.



గాంధీజయంతి సందర్భంలో జరిగిన సూత్ర యజ్ఞంలోపాల్గొన్న ప్రధాని నెహ్రూ

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు

ఉపరాష్ట్రపతిచే 27 న ప్రారంభం

బొంబాయి, అక్టోబర్ 15

అక్టోబరు 27 న న్యూఢిల్లీలో జరుగనున్న అంతర్జాతీయ చలన చిత్ర ప్రదర్శనోత్సవాలను ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రారంభిస్తారు

సమాచారశాఖ కార్యదర్శి యీ ఉత్సవాలు దేశంలో ఎలా ప్రాంతాలలో జరపటం కంటె ఒకే చోట జరపటం మంచిదని ప్రభుత్వ నిశ్చయమైనట్లు తెలిపారు.

అక్టోబరు 27 నుంచి నవంబరు 2 వరకు ఢిల్లీలోను, నవంబరు 3 నుంచి 9 వరకు కలకత్తాలోను, నవంబరు 7 నుంచి 13 వరకు మద్రాసులోను నవంబరు 10 నుంచి 16 వరకు బొంబాయిలో యీ ఉత్సవాలు జరుగుతాయి.

కేరళ ప్రభుత్వంలో అంతః కలహాలు

ఎన్నికలలో స్థానాల దృష్టితోనే అని కమ్యూనిస్టుల ప్రకటన

త్రిచూర్, అక్టోబరు 15

కేరళ మిశ్రమ పాధుత్వంలోని ఉభయపక్షాల మధ్య విభేదాలకు వచ్చే ఎన్నికలలో పార్లమెంటు సీటుల కేటాయింపు విషయమే ప్రాతిపదిక అని, రాష్ట్ర కమ్యూనిస్టు మండలి ఒక ప్రకటనలో తెలిపింది

ఇటీవల కేరళ మంత్రివర్గంలో అనేక విషయాలలో భేదాభిప్రాయాలు రావడానికి ఇదే హేతువుతప్ప మరేమీ కాదనీ ఎవరి స్థానాన్ని వారు బలపరచుకోవడానికే ఈ ఎత్తుపేరాంనీ కమ్యూనిస్టు వ్రకటన తెలుపుతున్నది

ఈ అంతఃకలహాలవల్ల అసంతృప్తి సామాన్య ప్రజల సమస్యలను గూర్చిన ఆలోచనే వారికి లేదన్నారు.

కార్మికుల కనీస వేతన సమస్యను ముందుగా ప్రభుత్వం చేపట్టాలని ఈ ప్రకటన కోరుతున్నది.

ప్రెస్‌కమిషన్ సూచనల పునఃపరిశీలన

అవసరమని దేశ భాషా పత్రికల సంఘం కోర్కె

బొంబాయి, అక్టోబర్ 15

సుప్రీం కోర్టు ఇటీవల వార్తా పత్రికల పుటల ధర నిర్ణయంపై ఇచ్చిన తీర్పు పరిణామంగా మధ్యతరహా వార్తా పత్రికల అభివృద్ధికి దోహదమిచ్చే ప్రెస్ కమిషను సూచనల పునఃపరిశీలన అవసరమని భారతీయ భాషా పత్రికల సంఘం నేడు ఒక ప్రకటనలో తెలియచేసింది. ఈ మార్పులను ఏర్పడిన సమితి పరిశీలించడానికి శ్రీ ఎ. ఆర్ భట్ నాయక్‌త్వాన ఒక ఉప సంఘాన్ని నియమించారు ఈ సంఘం తమ నివేదికను రెండు మాసాలలో సమర్పించాలని తెలియచేశారు

ఎగుమతులకు ప్రోత్సాహం

:(o):

వాణిజ్య సంస్థల సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 15

ఎగుమతుల అభివృద్ధికి వస్తు మార్పిడి విధానం అంతగా ఉపకరించదని ఇక్కడి అనేక వర్తక వాణిజ్య సంస్థల వారు దిగుమతి పగుమతి సంఘానికి నివేదించారు.

గురువారంనుంచీ, డాక్టర్ ఎ. రామస్వామి మొదలియార్ నాయకత్వాన జరగబోయే వారు వాణిజ్య సంస్థలనుంచిసాక్ష్యాన్ని సేకరిస్తున్నారు.

ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వాలని రాబడినన్నుని తగ్గించి ఋణ పొకర్యాలు కల్పించాలనీ కూడా యీ సంఘాలు సూచించాయి

దిగుమతి లైసెన్సులిచ్చే సందర్భంలో కొన్ని సంస్థలుకొత్త వారికి యీ లైసెన్సులివ్వకూడదన్నారు.

విజయవాడకు 7బస్సుల్లో ఆఫీసులు

నేడే ప్రారంభం

విజయవాడ, అక్టోబరు 15

ఉత్తరాంధ్ర బస్సుల్లో త్వరితగతిని జరిపే ఉద్దేశంతో విజయవాడలో ఏడు బస్సుల్లో సర్వీసులయాలు ఈ 16 నుంచి ప్రారంభించి ఉన్నారు ఈ పనియంలో ప్రజలు కూడా కాహకరించి కోన్ నెంబరు చిరునామాలతో సదహరించాలని కోరుతున్నారు

విజయవాడలో పోలీసు శతవార్షికోత్సవాలు

విజయవాడ అక్టోబర్ 15

విజయవాడలో అక్టోబర్ 21న ప్రారంభమయే పోలీసు శతవార్షికోత్సవాలకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ ఆలూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహిస్తారు పోలీసు మూవరింటెండెంట్ శ్రీ యం ఇ లెడ్డ ఈ ఉత్సవానికి అతిథులుగా ఏర్పాటు చేస్తున్నారు.

మతిభ్రష్టుని చేతులలో కుటుంబం మృతి

బొక్కో, అక్టోబర్ 15

మధ్య జపాన్‌లోని ఒక కుగ్రామానికి చెందిన వ్యక్తి గత సంవత్సరంగా ఉన్మాదవైద్యాలయంలో ఉండి ఇటీవల విడుదలయి ఇంటికి వచ్చాడు కొంత కాలం పరిగానే ఉన్నాడు కాని నిన్న రాత్రి ఉన్మాదం వ్రకోపించి తన ముగ్గురు కూతుళ్ళ చేత విషం త్రాగించి ఏకమొత్తిమి చంపేశాడు తరువాయి తన తలని, భార్యనూ ఇండి కత్తులతో కొట్టిచంపేసి చివరకు తనకూడ విషం త్రాగి చచ్చిపోయాడు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి సమితిపై వత్తిడి

పాకిస్తాన్ తీసుకోనున్న కొత్త చర్యలు

కరాచి, అక్టోబర్ 15

కాశ్మీర్ సమస్యా పరిష్కారాన్ని గురించి సమితిలో వత్తిడి తేవడానికి ప్రపంచ వ్రజాభిప్రాయాన్ని తనకు అనుకూలంగా చేసుకోవడానికి పాకిస్తాన్ కొన్ని నూతన చర్యలను తీసుకోనున్నది.

కాశ్మీర్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎ హెచ్ ఖాన్ మొన్న రావల్పిండిలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా జరుగవచ్చునని మాటాడారు

త్రిపురాలో మొట్టమొదటి యినుపదారి

పాండు, అక్టోబర్ 15

రైల్వేబోర్డు చేత మంజూరు చెయ్యబడిన కల్యాణ్‌పుట్-దరువనగర్ రైలు మార్గం నిర్మాణం వచ్చే పిబ్రవరిలో ప్రారంభించవచ్చునని అధికారికంగా యిక్కడికితెలియవచ్చింది. దీనికి రు. 2.3 కోటు ఖర్చు అవుతుందని అందనా చెయ్యబడింది నిర్మించాలనుకొన్న 150 మైళ్ళ అస్సాం-త్రిపుర మీటర్ గేజ్‌రైలుమార్గంలో యిది మొదటిభాగం దీనివల్ల పాకిస్తాన్ రైల్వేలకు, యితర రవాణా యేజంట్లకు వర్తిస్తుతం యిస్తున్న పెద పెద మొత్తాలు యింకా వాళ్ళకు చెందవు దాదాపు మిలియను వరకూ జనాభా ఉన్న త్రిపురాలో యిది మొట్టమొదటి యినుపదారి ...పిపిఎన్.

నుద్రాసు, అక్టోబర్ 15

మద్రాసు రాష్ట్ర భూసంస్కరణల బిలును యదాతథంగా ఎగువ సభ ఆమోదించింది.

ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్ల బాధ్యతలు

బ్రిగేడియర్ యన్. సేన్ గుప్తా ప్రసంగం

హైదరాబాద్ అక్టోబర్ 15

ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ దళం వార్షికోత్సవ సందర్భంలో నేటి ఉదయం ప్రదర్శన విన్యాసాలు జరిగాయి.

బ్రిగేడియర్ యన్. సేన్‌గుప్తా పందన స్వీకారం చేశారు.

నేడు ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజనీర్లపై గురుతర బాధ్యతలున్నాయనీ దేశం స్వయంపోషకం కావటానికి వీరంతా తమ బాధ్యతలను గుర్తించి ఎవర్తించాలనీ శ్రీ గుప్తా ప్రసంగిస్తూ అన్నారు.

ప్రసంగించి యుద్ధకాలంలో 18 ఎండ్రకీతం ఈ దళం ఏర్పడిందనీ, నాటినుంచీ నేడు అనేక చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చిందనీ పాంకేతిక నిపుణుల కొరత పరిశోధనల లోటు, వ్యవధి లేకపోవడంవల్ల ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజనీర్లు పాదుష్యానికి గురు ఎదీకి వచ్చిందనీ అన్నారు.

ఈ శాఖకు చెందిన 8 వేలమంది ఈ ప్రదర్శన విన్యాసాలలో పాల్గొన్నారు. వేలాది ప్రజలు ఈ ఉత్సవాన్ని సందర్శించారు.

ఉన్నత శ్రేణికి చెందిన సైనికాధికారులు, విమానశాఖ అధికారులు, ప్రభుత్వోద్యోగులు హాజరైనారు

వెస్ట్రన్ జనరల్ జి. యన్ చౌదురి ఒక సందేశాన్ని పంపారు.

ఆకాశవాణి

మంగళవారం

17-10-61

హైదరాబాద్. ఎ

(40 45 మీ740 కిలో సై)

ఉ 6-30 సుప్రభాత సంగీతం 6-35 భక్తిరంజని దేవస్తుతి 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయదాది ఎలి 7-45 సంగీత కచేరి 8-00 అంగమున వార్తలు 8-30 దేవేంద్ర మురళేశ్వర్. పేటువు 8-15 హిందీలో వార్తలు 8-45 ప్రసారసమాప్తి

మ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 సుగమ సంగీత్ 1-15 మధుర సంగీత్ 1-30 వాద్య గోష్ఠి 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ ఎలి 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ ఎ వలె 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా 6-00 సాయిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్యసందిని 6-30 సుగమసంగీత్ 7-00 తెలుగులోవార్తలు 7-15 మరాటి కొత్తలకు 7-30 గురుదేవుల పోర్వీలు 7-40 డాక్యుమెంటరీ చిత్రగీతి 7-45 రేడియో వార్తావాహిని 7-55 విరామసంగీతం 8-00 వర్తమానము (ఉర్దూ) 8-10 విరామ సంగీతం 8-15 కొత్తకల ఉత్తరాలకు జవాబులు 8-25 పరామ సంగీతం 8-30 దేవేంద్ర మురళేశ్వర్ పేటువు 9-00 అంగమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 కర్ణాటక సంగీత కచేరి 10-30 వాతావరణ సూచన, వ్రసారసమాప్తి.

హైదరాబాదు - బి

49-02 మీ (6120 కిలో సై)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

మ 2-00 ఎ-వలె మత్తుస్వామి దీక్షితర్ కృతులు 2-30వాతావరణ సూచన-వ్రసారసమాప్తి.

60-12 మీ (4990 కిలో సై)

సా 6-00 హైదరాబాదు ఎ వలె 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులోవార్తలు 7-00 గ్రామస్థుల కార్యక్రమము 7-45 హైదాబాదు ఎ వలె 8-00 హరికథ సప్తాహం (విజయవాడ నుండిరిలే) 9.45వాద్యసంగీతం 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణ సూచన వ్రసార సమాప్తి.

విజయవాడ

657 1 మీ (840 కిలో సై)

ఉ 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని 6-55 వ్రసార విశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 ఎమ్.ఎస్ బాల సుబ్రహ్మణ్య శర్మ 7-45 సంగీత కచేరి 8-00 అంగమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వ్రసార సమాప్తి

మ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 పేకంటం 1-30 యుగళ గీతావళి 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, వ్రసార సమాప్తి

సా 6-00 సాయిక వ్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్యసందిని (హైదరాబాదు నుండి రిలే) 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే) 8-00 కథా కాలక్షేపం 9-00 అంగమున వార్తలు 9-15 ముత్తుస్వామి దీక్షితుల నవగ్రహ కీర్తనలు 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణ సూచన, వ్రసార సమాప్తి

భారత ప్రభుత్వ బహుమతి పొందినవారు. 25 వేలు గెలుచుకున్న 9 ఏళ్ళ బాలుడు కె యం గాంధి.

విర్ణీత గడువు ముగిశాక విరాకరింపబడినట్లుగా పరిగణించాలని కూడా 1960 ఖనిజ రాయతీ నియమావళి నిర్దేశిస్తున్నది.

60 ఖనిజ రాయతీ నియమావళి అమలులోకి వచ్చిన తేదీ నాటికి అపరిష్కృతంగా మిగిలివున్న దరఖాస్తుల విషయంలో ఖనిజ రాయితీలకై పెట్టుకున్న దరఖాస్తుల పరిష్కారానికై గల తొమ్మిది నెలల గడువును 1969 నవంబరు 28 వ తేదీ నుంచి లెక్కించడం జరుగుతుంది ఖనిజ రాయితీలకై పెట్టిన దరఖాస్తుల పరిష్కారం ఆలస్యాలు జరుగకుండా వుండేందుకై ప్రభుత్వం దర్యాప్తు గైకొంటున్నది. ఖనిజ రాయితీలకొరకు కలెక్టరు దాఖలు చేసిన దరఖాస్తులను ప్రభుత్వానికి అందజేయడానికై యీ సందర్భములో ప్రభుత్వం గడువులు నిర్ణయించింది. నియమావళిలో నిర్దేశించిన గడువులలోపుగా దరఖాస్తులన్నీ పరిష్కరింపబడటానికి వీలుగా ప్రభుత్వం యీ దర్యాప్తు తీసుకున్నది.

ఖనిజంరాయతీల మంజూరీ

ప్రభుత్వం వివరణ

హైదరాబాదు, అక్టోబరు 16

ఖనిజ రాయతీలకై రాష్ట్ర ప్రభుత్వానికి పెట్టుకున్న దరఖాస్తుల పై దర్యాప్తు తీసుకోవడంలో ఆలస్యాలు జరుగుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. కొన్ని యీ విషయానికి సంబంధించిన యదార్థ పరిస్థితులను ఎజెంట్ సమాచారార్థమై ప్రభుత్వం వివరించి దలచినది

1967 సంవత్సరము ఖనిజాల (క్రమబద్ధం అభివృద్ధి) చట్టం 18 సెక్షను ననుసరించి భారత ప్రభుత్వం జారీ చేసిన 1960 ఖనిజ రాయతీల నియమావళి, 1960 సంవత్సరం 28 వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. ఈ నియమావళి ప్రకారం గనుల త్రవ్వకానికి లైసెన్సు కొరకు పెట్టుకున్న దరఖాస్తులపై దర్యాప్తు తీసుకోవడం, అవి చేరిన 6 నెలలోపుగా ముగియాలి పోతే లైసెన్సుల పునరుద్ధరణ కొరకు దాఖలు చేసే దరఖాస్తులు, లైసెన్సు గడువు ముగిసే లోపుగా పరిష్కరించ ఇదాలి. ఇలువంటి సందర్భాలలో లైసెన్సు గడువు పూర్తి కావడానికి 90 రోజులు ముందుగానే పునరుద్ధరణ నిమిత్తం దరఖాస్తులు ఇవ్వవలసి వుంటుంది.

గనుల కొలు మంజూరు కొరకు పెట్టుకునే దరఖాస్తులను అవి చేరిన 6 మాసములలోపుగా పరిష్కారం చేయాలి. అలాగే కొలు పునరుద్ధరణ కొరకు పెట్టుకున్న దరఖాస్తులను అవి అందిన తొంబై రోజులలోపుగా పరిష్కరించాలి. ఇలాంటి సందర్భాలలో కొలు గడువు ముగియడానికి అరువదిలలు లోపుగా దరఖాస్తులు ఇవ్వడం అవసరం. ఖనిజ రాయితీల కొరకు పెట్టిన దరఖాస్తులను నిర్ణీత గడువులోపుగా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయనట్లయితే అపరిష్కృతంగా వుండిపోయిన దరఖాస్తులు,

వరంగలు, అక్టోబర్ 15

అక్టోబరు 21 నుండి ఇక్కడి ప్రారంభం కానున్న పోలీసు శతవార్షికోత్సవాలకు రాష్ట్ర మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించగలరని డి.బి.జి. శ్రీ పాటిల్ తెలుపుతున్నారు

ఈ సందర్భంలో పోలీసులకు పి పి విభాగాలలో పోటీలు జరుగుతాయి.

మద్రాసులో ఉన్నప్పుడు
గుప్తాస్ అజంతా హోటల్
82 రాయపేట హైరోడ్, మద్రాసు-14
GUPTAS AJANTA HOTEL
అదునికి సౌకర్యాల మధ్య
సౌకర్యంతంగా మకాం చేయండి
ఫోన్ : 84491-5 లైన్లు.
KRC/GA-1

వచ్చే నెలలో పశిష్ఠపై వంతెన పని ప్రారంభం

విజయవాడ అక్టోబరు 15

పశిష్ఠ నదిపై సిద్ధాంతంపద్ధ వంతెన నిర్మాణ కార్యక్రమం నవంబరులో ప్రారంభించనున్నానని హెచ్ఎస్ ఛీఫ్ ఇంజనీర్ మహమ్మద్ ఉస్మాన్ ఇక్కడ విలేఖరులకు తెలిపారు.

ఆరు వర్షాంగుల పొడవుగల ఈవంతెన మూడు సంవత్సరాలలో పూర్తి కాగలదనీ దీనికి రు. 1 కోటి వ్యయమవుతుందనీ గోదావరిపై అలమూరువద్ద కడుతున్న వంతెన 1963 మధ్యకాలానికి పూర్తి కాగలదనీ, ఈ రెండు వంతెనలు పూర్తి అయినవారు జాతీయ రహదారి రాజమహేంద్రి వరంనుండి మళ్ళించే అవకాశం ఉన్నదనీ అన్నారు

వారణాసి నుండి కన్యాకుమారి వరకూ ఏ అత్యంతరగమ రైలు ప్రయాణ పొకర్యాలకు ఉపకరించే ప్రణాళిక క్రింద నిర్మమవుతున్న రంగాపురంవద్ద కృష్ణా నదిపై వంతెన 862వ్ల, రాంతానికి పూర్తి కాగలదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రథమ కన్నడసాహిత్యసమ్మేళనం

హైదరాబాదు అక్టోబరు 15

ఆంధ్ర ప్రదేశ్ కన్నడ సాహిత్య ప్రథమ సమ్మేళనం నేడిక్కడ జరిగింది. ఈ సందర్భంలో ప్రొఫెసరు జి. కె భీమసేన్‌రావు ప్రసంగిస్తూ ఆంధ్ర-కన్నడ భాషలు మూల ద్రవిడ భాషనుంచి ఉద్భవించాయని అన్నారు. పార్లమెంటు సభ్యుడు డాక్టరు జి యస్. మెల్కొటే సభ్యులకు స్వాగత మిచ్చారు.

రష్యాప్రతిపాదనకు అమెరికా తిరస్కృతి

సమితి కార్యదర్శి యియామక సమస్య

బహుజాతిసమితి అక్టోబర్ 14

సమితి కార్యదర్శి పదవిని భర్తీ చేయటానికి రష్యా చేసిన జాతి ప్రతిపాదనను అమెరికా నిర్మొహమాటంగా తిరస్కరించివేసినది

రాజకీయ ప్రాతిపదికపై తన సభ్యులను నియమించుకుటూ నూతన ప్రధాన కార్యదర్శిపై ఒత్తిడి తెలిసి సోవియట్ యూనియన్ సమితి మూల సూత్రాలకే భంగం కలిగించటానికి యత్నిస్తున్నదని అమెరికా ప్రతినిధి ఒకరు అన్నారు.

సమితినుండి దక్షిణాఫ్రికావిడిపోదు

:(o):

డాకర్ వెర్వోర్డు స్పష్టీకరణ

కింబర్లీ అక్టోబరు 15

సమితినుంచి దక్షిణాఫ్రికా విడిపోదనీ స్వాతంత్ర్యంకోసం పోరాడుతూ ఆ సంస్థలోనే ఉండగలదనీ దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ హెచ్ ఎఫ్ వెర్వోర్డు అన్నారు

టౌన్ హాలులో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ఆయన ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు

సమితిలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం అవలంబించిన వైఖరి దక్షిణాఫ్రికా ప్రజలకు నిస్సహాయాన్ని కలిగించిందన్నారు అయితే దక్షిణాఫ్రికా ప్రభుత్వం వైఖరి దక్షిణాఫ్రికా ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించటం కాదన్నారాయన

దక్షిణాఫ్రికాపై ప్రతిపాదించిన అభిశంసన తీర్మానాన్ని బలపరచిన పశ్చిమ రాజ్యాలలో హాలండ్ ఒకటి

వరద బాధితులకు సహాయం

కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15

బీహారు వరద బాధితులకు ప్రజలు ఉదారంగా విరాళాలివ్వాలని కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి మంగళి ఒక విజ్ఞప్తి చేసింది కేంద్రం యీ వరద బాధితులకు సత్వర సహాయం చేయాలనికూడా కోరారు

క్రికెట్ పోటీ

బరోడా అక్టోబర్, 15

వెంబ్లీలో వెస్ట్ జోనల్స్ మధ్యజరుగుతున్న తొలి క్రికెట్ మ్యాచ్‌లో ఆల్ రౌండర్ క్రికెట్ పోటీ రెండవ ఇన్నింగ్సులో లంచ్‌వేళకు ఒక వికెట్ నష్టానికి వెంబ్లీ జోన్ జట్టు 68 పరుగులు సాధించింది

మొదటి ఇన్నింగ్సులో వెస్ట్‌జోన్ 360 పరుగులు సాధించగా వెంబ్లీజోన్ 330 పరుగులు సాధించింది.

అదనపు ఖర్చు లేకుండా వాయిదాల పద్ధతిపై
Tele Sonic రేడియోలు
మరొకవ్యాయం అరిస్తున్నాయి
అందరికీ అందుబాటులో ఉండే ధరలు గల వివిధ సమూనాలు
పర్యాయ శాశ్వతికి - పనితనానికి - మన్నికకు
టెలిసానిక్ రేడియోలు పేరు పొందినవి
మోడరన్ ఎలక్ట్రానిక్, సుల్తాన్ బజార్, హైద్రాబాద్
విజయ ఎలక్ట్రానిక్స్ రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్

ప్రకటన

ఆక్సిలియరీ నర్సు మిడ్‌వైఫ్ శిక్షణ—ఆంధ్రప్రదేశ్

1962 జనవరి 15వ తారీఖు నుండి ప్రారంభమయ్యే ఆక్సిలియరీ నర్సు మిడ్‌వైఫ్ శిక్షణ కొరకు శ్రీ అభ్యర్థుల వద్ద నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

1 కావలసిన కనీసపు అర్హతలు :-
7 వ తరగతి ఉత్తీర్ణులైయుండవలెను మెట్రిక్యులేషనుగానీ అంతకు సమానమైన పరీక్షగానీ ఉత్తీర్ణులైన వారికి ఎత్తుకత చూపబడును
2 వయస్సు:- తేది 1-1-1962 నాటికి 17 సంవత్సరాలకు తక్కువగాగాని 30 సంవత్సరాలకు పైబడిని వయస్సు ఉండవలెను
3 శిక్షణకాల పరిమితి :- రెండు సంవత్సరములు
4 శిక్షణకాలములో యివ్వబడు భత్యములు :- స్టైపెండు
భత్యము (నెలకు)—60 రూ. నెల 1 కు
5 పాఠము లన్నియు ఆంగ్ల భాషలో నేర్పబడును
ఈ క్రింది వివరములుగల దరఖాస్తులు 15-11-61 తేది సాయంకాలము 5 గంటలలోగా గవర్నమెంటు మెటర్నిటీ హాస్పటలు హైదరాబాదు, సూపరింటెండెంటు వారికి చేరవలెను
1. పూర్తి పేరు:
2. వయస్సు, పుట్టిన తేదీ:
3 స్కూలయినచదివిన మూడు వేసిన తరగతి (ఏ భాషలో చదివినది)
4. జన్మస్థానము.
5 అవివాహిత/, వివాహిత/, విడాకులు:
6 ఉత్తర ప్రత్యుత్తరములకొరకు మీ పూర్తి చిరునామా.
7 మీ పూర్తి చిరునామా, వాయిదాలు, పోస్టేజి బిళ్ళలు అంటించిన కవరు జత చేయబడవలెను.
8 దరఖాస్తు పారములలో అభ్యర్థులు తమ స్వంత యక్షరములతో వ్రాయవలెను
9 ఆంగ్లము భాష సంపూర్ణంగా తెలిసినవారే దరఖ